తీన్మార్
తెలుగు దినపత్రిక

# మన గుండెను మనం కాపాడుకుందాం

హార్ట్ ఎటాక్ గుండె నొప్పి –ఛె స్ట్‌పెయిన్ ..ఇలా ఏ పేరుతో పిలిచినా ఇవన్నీ ఉన్నపళంగా మనిషి ప్రాణాలు తీసేవే. ఇలాంటిరోగాలతో ఆకస్మికంగా ప్రాణాలు వదలడం అనేది గతంలో అరవై ఏళ్ళు దాటిన వారిలో ఎక్కువగా ఉండేది.ఇప్పుడు ముప్పయి,నలభై ఏళ్ళ వయసుగల యువతీ యువకులు ఈ కారణాలతో ఉన్నట్టుండి కుప్పకూలుతున్నారు.ఇందుకు కారణం మ్హూరిన జీవన విధానం, ఆహారపు అలవాట్లు,తదితర కారణాలను వైద్యులు చెబుతున్నారు.రెండేళ్ళ క్రితం వచ్చిన కరోనా తర్వాత మన జీవన విధానంలో చాలా మార్పులు తెచ్చింది.ఆహారపు అలవాట్లలో కూడా మార్పులు వచ్చాయి.కరోనా పోయినా ఆ జీవన విధా నం,అలవాట్లు మనల్నివిడిచి పెట్టడం లేదు.దానికి తగినట్టు సామాజిక మాధ్యమాల ప్రభావం వయసుతో నిమిత్తం లేకుండా అందరి మీదా పని చేస్తోంది.ఉదయం లేస్తూనే కాఫీ తాగే అలవాటు మాదిరి బదులు సెల్‌ఫోన్‌ని చేతుల్లోకి తీసుకుని తమకు కావల్సిన ప్రోగ్రామ్‌ల కోసం అన్వేషణ అనేది ప్రబలిపోయింది. మనగుండెను కాపా డుకుందాం అనే నినాదంతో కార్యక్రమాలు వస్తున్నా యంటే గుండెపోటు సమస్య ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. అలాగే సస్పెన్స్, థ్రిల్లర్ కథలు, ఇతరకార్యక్రమాల కోసం అన్వేషణ జరపడం నిత్యకృత్యమైంది.గతంలో నిద్ర లేవగానే ఏరోజుకారోజు కార్యక్రమాలను సమీక్ష చేసుకునేవారు.ఈరోజు ఎవరిని కలవాలి?ఏయే ప్రాంతా లకు వెళ్ళాలి? అనే అంశాలపై పునశ్చరణ చేసుకునే వారు.ఇప్పుడు అలాంటివేమీలేవు.సామాజిక మాధ్య మాల్లో చానల్స్‌ని వరుసపెట్టి తిప్పేసి సంచలనాల కోసం ఎదురు చూడటం అలవాటైంది.దీంతో మనిషిలో టెన్షన్ పెరిగి పోతోంది. చదివే వార్తలు, చూసే దృశ్యాలతో బీపీ మరింత పెరిగి పోతూ ఉంటుంది.మన పూర్వీకులు అలవాటు చేసిన పద్ధతులకు స్వస్తి చెప్పి ఆధునిక జీవన విధానాన్ని అలవర్చుకున్న తర్వాతనే ఇలాంటి దుస్థితి ఎదురవుతోంది. మన పెద్దలు ఎలాంటి సంచలనాత్మక వార్త, లేదా సమాచారం విన్నా నిండుకుండ తొణకనట్టుగా ఉండేవారు.మంచి,చెడు అనే తేడాలేకుండా అన్ని వార్తలను సమానంగా స్వీకరించడం ద్వారా మనిషి తనను తాను అదుపు చేసుకోవచ్చు. అలాగే, ఆలోచనలు అవధులు దాటుతుండటంవల్ల కూడామనిషిలో ఆందోళనలు పెరుగుతున్నాయి.అందుకే నడుస్తున్న వారు ఉన్నట్టుండి పడిపోవడం,వాహనాలు స్టార్ట్ చేసే వారు కుప్పకూలి పోవడం,బస్సు ఎక్కుతూ పడిపో వడం వంటి సంఘటనలు ఈ మధ్య ఎక్కువ అవుతు న్నాయి. బస్సు డ్రైవర్లకు ఈ మధ్య గుండెపోట్లు తరచూ వస్తున్నాయి. సకాలంలో బస్సును పక్కకుతీసి ఆపుతూ ఉండటం వల్ల ఈ మధ్య కొన్ని ఘోరమైనప్రమాదాలు తప్పిపోయాయి. అలాగే, విమానాల్లో పైలట్లకు ఉన్నపళంగా స్ట్రోక్ రావడంతో కో పైలట్‌లు అప్రమత్తమై ప్రమాదాల నుంచి ప్రయాణీకులను రక్షించిన సంఘటన లున్నాయి. ఇప్పుడు ఉదహరించిన సంఘటనలన్నీ ముప్పయి,నలభై ఏళ్ళ వయసు గల విషయంలోచోటు చేసుకున్నవే.దీనికి కారణాలపై నలుగురూ,నాలుగు రకాలుగా చెప్పుకోవడాన్ని చూస్తున్నాం. ఇప్పుడు తిండి అలాంటిది,ఇప్పుడు వడ్లు,పప్పు ధాన్యాలు కృత్రిమ ఎరువులతో పండిస్తున్నారు.వాటిలో జీవం ఏముం టుంది?అందుకే చిన్న వయసు వారు కూడా పడిపోతు న్నారంటూ పాత కాలం వారు విశ్లేషణలు ఇస్తుంటారు. పోషకాహార లోపం వల్లనే ఇలాంటి ఘటనలు సంభవిస్తు న్నాయని వైద్యులు పేర్కొంటూ ఉంటారు.మనం తీసుకునే ఆహారంలో పోషకాహారాలెన్ని ఉన్నాయో తూకం వేసుకుని సరిచూసుకునేవారెందరు ? అలా చూసుకోవడానికి ఎవరికైనా వ్యవధి ఎక్కడుంది? ఉద యం లేచింది మొదలు రాత్రి పడుక్కునే వరకూ పరుగుతోనే జీవితం.ఆధునిక ప్రపంచంలో పెరిగిన పోటీ అందుకు కారణం.ఎంత పరుగు తీసినా సమ యానికి ఆఫీసుకు చేరుకోగలమా? లేదా అనే టెన్షన్ మనిషిలో పెరుగుతూ ఉండటం వల్ల ఉన్నపళంగా గుండె ఆగిపోవడం వంటి దుర్ఘటనలు చోటు చేసుకుం టున్నాయి. టెలివిజన్ చానల్స్‌లో మనుషుల్లో ఆరోగ్య స్పృహ పెంచేందుకు వివిధ కార్యక్రమాలను రోజూ ప్రసారం చేస్తుంటారు.తాము ఆరోగ్యంగా ఉన్నామనీ, అవి తమకు అవసరంలేదని యువత చానల్స్ తిప్పేస్తూ ఉంటారు. ఆ కార్యక్రమాల్లో కూరగాయలు, మాంసం, తదితర ఆహార పదార్థాల్లో ఏయే విటమిన్లు ఉన్నాయో, వాటి ఉపయోగాలేమిటో విడమర్చి చెబుతూ ఉంటారు. ఆ కార్యక్రమాల్లో పాల్గొనేది అనుభవం ఉన్న వైద్యులే కానీ, వారు చెప్పే విషయాలను నోట్ చేసుకుని ఆ యా విట మిన్లు గల ఆహార పదార్థాలను మాత్రమే సేవిం చాలన్న నిర్ణయం తీసుకున్నా, ఒకటి రెండు రోజులు ఆ పద్ధతులను పాటించి,మళ్ళీ మామూలు ధోరణిలో మనిషి జీవనం సాగుతున్నప్పుడు ఆరోగ్య సూత్రాలు ఎన్ని విన్నా ఏమిటి ప్రయోజనం? కరోనా తగ్గినా దాని ప్రభావం కారణంగానే ఉన్నపళంగా మనుషుల్లో అలసట,తలతిరిగి పడిపోవడం వంటివి రావడానికి కారణమన్న వాదనలో అసత్యం లేకపోవచ్చు.మన చుట్టూ ఉన్న వాతావరణ ప్రభావం కూడా మన ఆరోగ్యంపై పని చేస్తూ ఉంటుంది. ఉన్నపళంగా గుండెపోటు వస్తే కార్డ యాక్ రిసిటేషన్ (సీపీఆర్) ద్వారా మనిషిని కాపాడవచ్చని ఇటీవల పలు సంఘటనల ద్వారా రుజువు అయింది.

## బిఆర్ఎస్ సోషల్ మీడియా కో కన్వీనర్ గా రాసమల్ల మహేందర్



రాజాపేట, అక్టోబర్ 11(తీన్మార్ న్యూస్): ఆలేరు నియోజకవర్గ బిఆర్ఎస్ సోషల్ మీడియా కో కన్వీనర్ గా రాజాపేట మండలం, పారుపల్లి గ్రామానికి చెందిన రాస మల్ల మహేందర్ ను డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి నియమించారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అవకాశం కల్పించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, డిసిసిపి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన బిఆర్ఎస్ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే సునీత మహేందర్ రెడ్డి గెలుపుకై కష్టపడి పని చేస్తానని గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతానన్నారు.

# 50 రోజుల అక్షర యుద్ధం చేయండి

**– హ్యాట్రిక్ సిఎం సాకారం మీతోనే : బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి**

**– మారుమూల గ్రామం నుండి నన్ను వెలికి తీసింది సోషల్ మీడియానే**




ములుగు, అక్టోబర్ 11 (తీన్మార్ న్యూస్): రానున్న 50 రోజుల పాటు అక్షరయుద్ధం చేయాలని ములుగు జడ్పీ చైర్ పర్సన్, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వారియర్స్ కు పిలుపునిచ్చారు. బుధవారం ములుగు జిల్లా కేంద్రంలోని లీలాగార్డెన్ లో ఏర్పాటు చేసిన ములుగు నియోజక వర్గ బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వారియర్స్ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్, రెడీకో ఛైర్మెన్ వై సతీష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవింద్ నాయక్ తో కలిసి ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ మేరకు బడే నాగజ్యోతి మాట్లాడుతూ ప్రస్తుత అభివృద్ధి చెందుతున్న రోజులలో చరవాణి ప్రతి ఒక్కరికి ఒక అత్యవసర వస్తువుగా మారిందని దీనిని ఉపయోగించి ఇందులో ఉన్న వివిధ అంశాలను, ఇంటర్ నెట్ ను ఉపయోగించుకుని ఎన్నో అద్భుతాలను సృష్టించవచ్చునని, వాట్సాప్, ఫేస్ బుక్, ట్విట్టర్ వంటి వేదికల ద్వారా ప్రభుత్వ అద్భుత పథకాలకు సంబంధించిన సమాచారాన్ని క్షణాలలో కొన్ని లక్షల మందికి చేరే వేయవచ్చునని ఆమె అన్నారు. అదే విధంగా హ్యాట్రిక్ సిఎం అనే దాన్ని సహాకారం చేసుకోవడంలో సోషల్ మీడియా వారియర్స్ పాత్ర ఎంతో ప్రత్యేకమైనదని ఆమె అన్నారు. మారుమూల గ్రామంలో వున్న తనను సిఎం కేసిఆర్ దృష్టికి వెళ్లేలా చేసింది సోషల్ మీడియానేనని, ఇక్కడ ఉన్న వారి తల్లిదండ్రులు వేరైన మనందరి నాయకుడు కేసిఆర్ అని ప్రతి కార్యకర్త కేసిఆర్ సైన్యంలో సభ్యుడని నియోజక వర్గంలో సోషల్ మీడియాలో జరిగే యుద్ధంలో ప్రతి కార్యకర్త చురుకుగా పాల్గొనాలని వారిని కాపాడుకునే బాధ్యత తనదని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు రైతు బందు సమితి అధ్యక్షుడు పల్లా బుచ్చయ్య, ములుగు జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడు శీలం మధు, ఓడిసిఎం వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, గోవిందరావుపేట ఎంపిపి సూడి శ్రీనివాస్ రెడ్డి, తాడ్వాయి ఎంపిపి గొంది వాణిశ్రీ, దుర్గం రమణయ్య, కోగిల మహేష్,మండల పార్టీ అధ్యక్షులు కొమ్మనిబోయిన వేణు, ఏర్ప సూరయ్య,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి వెన్ను ముక్కలా ఎమ్మార్ఆర్ యువసేన పనిచేయాలి

**– టిపిసిసి ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి పిలుపు**

**– ఎమ్మార్ఆర్ యువసేన నియామక పత్రాలు అందజేత**



ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 11 (తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలోని మల్ రెడ్డి రంగారెడ్డి యువసేన కు సంబంధించిన నియామక పత్రాలను టిపిసిసి ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి బుధవారం మధ్యాహ్నం తొర్రూరు క్యాంపు కార్యాలయంలో అందజేసారు. ఎమ్ఆర్ఆర్ యువసేన ఎ బ్లాక్ అధ్యక్షుడిగా మంకాల కరుణాకర్, యువసేన నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ముచ్చర్ల సంపత్, యువసేన ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులుగా రావణమోని లింగం ముదిరాజ్, యువసేన ఇబ్రహీంపట్నం మున్సిపల్ అధ్యక్షుడిగా చింతపట్ల జగదీశ్వర్ (కిరణ్.), యువసేన మంచాల మండలం అధ్యక్షుడి గా రావుల రాఘవ కురుమ, యువసేన మంచాల మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ గా జెనిగే మహేష్ యాదవ్, యువసేన యాచారం మండల అధ్యక్షుడిగా పఠాన్ అఖిల్ ఖాన్, యువసేన ఆదిభట్ల మున్సిపాలిటీ అధ్యక్షుడిగా నీళ్ల మహేష్ గౌడ్, పైన పేర్కొన్న వ్యక్తులకు ఎమ్ ఆర్ ఆర్ యువసేన నియామక పత్రాలను టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా అందజేసారు. కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా ఉంటూ వచ్చే ఎన్నికల్లో మల్ రెడ్డి రంగారెడ్డి ని బారి మెజార్టీతో గెలిపించుకునేలా ఎమ్ ఆర్ ఆర్ యువసేన పనిచేస్తుందని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు భూపతి గళ్ళ మహిపాల్, చిలుక మధుసూదన్ రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు ఏదుళ్ళ పాండురంగారెడ్డి, ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి చందు, వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి,సీనియర్ నాయకురాలు అమృత సాగర్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల బాల శివ గౌడ్, మాజీ ఎంపీపీ కొర్ర జ్యోతి శ్రీనివాస్ నాయక్, ఇబ్రహీంపట్న%శీ% మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్, ఎంపీటీసీ అరవింద్ నాయక్, ఓబీసీ సెల్ అధ్యక్షులు, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సుబ్బురు పాండు, సుబ్బురు మల్లిక, లక్కరాజు, ప్రశాంత్ కుమార్, మున్సిపల్ అధ్యక్షులు ఆకుల ఆనంద్ కుమార్, గౌని బాలరాజ్ గౌడ్, కుంట్ల ఉదయ్ పాల్ రెడ్డి, పోలమోని రామకృష్ణ యాదవ్, నాయకులు సోప్పరి రవికుమార్, పెద్దిగారి శ్రీకాంత్, సాయి తేజ, కొంకని విజయ్, ముత్యాల రాజశేఖర్, జమల్ పూర్ శ్యామ్ లాల్, ఇమ్రాన్, సోహెల్, పగడాల నగేష్, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుల నియామకం

**– జిల్లా కార్యవర్గ సభ్యులుగా నియామక పత్రం అందుకున్న బత్తిని మధు**



వనపర్తి టౌన్, అక్టోబర్ 11(తీన్మార్ న్యూస్): వనపర్తి పట్టణ అధ్యక్షులు బచ్చు రాము ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా బిజెపి అధ్యక్షులు రాజ వర్ధన్ రెడ్డి చేతుల మీదుగా బత్తిని మధు జిల్లా కార్యవర్గ సభ్యులుగా నియామక పత్రము అందుకున్నారు. అదేవిధంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులైన సబ్ రెడ్డి వెంకట్ రెడ్డి చేతుల మీదగా రఘు యాదవ్ బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడిగా నియాపక పత్రం అందుకున్నారు. వీరు రాబోయే ఎన్నికల్లో చురుకుగా పాల్గొనాలని జిల్లా అధ్యక్షులు రాజవర్ధన్ రెడ్డి సూచనలు చేశారు. రాబోయే ఎన్నికలలో బిజెపి పార్టీని గెలిపించాలని అందర్నీ కోరారు. ఈ కార్యక్రమంలో బత్తిని మధు, రఘు యాదవ్ మాట్లాడుతూ మేము పార్టీని బలోపేతం చేయడానికి, గెలిపించడానికి కృషి చేస్తామని తెలియజేశారు. మాకు మా భుజాల పైన బాధ్యతలు పెడుతున్నందుకు జిల్లా బిజెపి అధ్యక్షులు రాజ వర్ధన్ రెడ్డి కి మరియు అదేవిధంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు, వనపర్తి పట్టణ అధ్యక్షులకు, మాపై నమ్మకం ఉంచి మాకు ఈ బాధ్యతను అప్పజెప్పినందుకు తప్పకుండా పార్టీ కోసం పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ కో కన్వీనర్ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ, బుడ్డన్న, రాయన్న సాగర్ మరియు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# బహిరంగ సభా ప్రాంగణాన్ని పరిశీలించిన బీఆర్ఎస్ నాయకులు





పాలేరు, అక్టోబర్ 11(తీన్మార్ న్యూస్): ఈ నెల 27 న బీఆర్ఎస్ నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు సీఎం కెసిఆర్ రానున్నారు. దీంతో ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఆదేశాలతో కూసుమంచి మండలం, జీళ్ళచెరువు గ్రామంలో సభ ఏర్పాట్లను నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు పరిశీలించారు. మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు వేముల వీరయ్య, ఆసిఫ్ పాషా, నేలకొండపల్లి మండల పార్టీ అధ్యక్షులు వున్నం బ్రహ్మయ్య, రూరల్ మండలం బెల్లం వేణుగోపాల్, డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, ఎంపీపీలు బానోత్ శ్రీనివాస్ నాయక్, బోడ మంగిలాల్, ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు ఓబిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు మాలేడి వెంకన్న, మాజీ మండల పార్టీ అధ్యక్షులు చాట్ల పరశురాం, మీడియా అధ్యక్షులు వడ్త్యా బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు ప్రారంభం

పాలేరు, అక్టోబర్ 11(తీన్మార్ న్యూస్): చదువు మధ్యలో ఆపేసి, రెగ్యులర్‌గా పాఠశాలకు వెళ్లలేని వారికోసం సార్వత్రిక విద్యా విధానం ద్వారా చదువుకునే అవకాశాన్ని తెలంగాణ ఓపెన్ స్కూల్ సోసైటీ కల్పిస్తున్నదని, అడ్మిషన్లు ప్రారంభమైనట్లు కూసుమంచి ఉన్నత పాఠశాల ఆర్ వీరాస్వామి ప్రధానోపాధ్యాయులు తెలిపారు. వివిధ కారణాలు వలన టెన్త్, ఇంటర్మీడియట్లో చదువు ఆపేసిన వారు మళ్లీ చదువు కొనసాగించడానికి చక్కటి అవకాశమన్నారు. అక్టోబర్ 13వ తేది వరకు ఆలస్య రుసుముతో అడ్మిషన్ పొందవచ్చన్నారు. పదో తరగతి చదువుకునే వారు టీసీ, బర్త్, క్యాస్ట్, ఆధార్ సర్టిఫికెట్లు, పాస్ పోర్టు సైజ్ ఫోటో, ఇంటర్ చదువుకునేవారు పదోతరగతి మార్కుల పట్టిక, కులం, ఆధార్ సర్టిఫికెట్లు, పాస్ పోర్టు సైజ్ ఫొటోలతో కూసుమంచి ఉన్నత పాఠశాలకు రావాలన్నారు. ఓపెన్ టెన్త్, ఇంటర్ సర్టిఫికెట్లకు ప్రభుత్వం గుర్తింపు ఉంటుందని, ఉన్నత చదువులు, పదోన్నతులు, ఉద్యోగాలకు కూడా అర్హత ఉంటుందని ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు కూసుమంచి సెంటర్ కో ఆర్డినేటర్ టీ శోభన్ బాబు 9948597174 నెంబర్‌ను సంప్రదించవచ్చు అని తెలిపారు.


# అనాధాశ్రమంలో అన్నదానం





యాదాద్రి ప్రతినిధి, అక్టోబర్ 11(తీన్మార్ న్యూస్): విశ్వ ధరణి రియల్ ఎస్టేట్ ఎండీ యాదగిరి మాధవి లా పెద్ద కూతురు కేతశ్రీ జన్మదిన సందర్భంగా రాయగిరి సహృదయ వృద్ధ అనాధాశ్రమంలో అనాధ వృద్ధులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి విశ్వ ధరణి సంస్థ ఎండీ, కుటుంబ సభ్యులు హాజరై జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. వారితోపాటు రాష్ట్ర రజక సంఘ కన్వీనర్ సట్టు తిరుమలేష్, బంధుమిత్రులు, వారి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయులు లక్ష్మికి వీడ్కోలు సత్కారం




ఆలేరు, అక్టోబర్ 11(తీన్మార్ న్యూస్): ఆలేరు మండలంలోని కొలనుపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న లక్ష్మి బదిలీపై ఆలేరుకు వెళ్లిన సందర్భంగా బుధవారం వీడ్కోలు సమావేశం సమావేశం నిర్వహించారు. సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మిని ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ రాజబోయిన కొండల్, ఉపాధ్యాయులు రామచంద్రయ్య, సత్యవతి, సైదా, నాగేశ్వరరావు, లక్ష్మణ్ నాయక్, లింగయ్య, బంగారయ్య, అప్పయ్య, ఇబ్రహీం, హసీనా బేగం, స్వరూపరాణి, తదితరులు పాల్గొన్నారు.

# మాల్ చెక్ పోస్ట్ లో ముమ్మరంగా వాహనాల తనిఖీలు






యాచారం, అక్టోబర్ 11(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో యాచారం పోలీసులు మాల్ చెక్ పోస్ట్ వద్ద వాహనాలను ఆపి క్షుణంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో ప్రతిఒక్కరూ ఎన్నికల రూల్స్(నియమావళి)ని పాటించాలని, మద్యం, నగదు తరలింపు విషయంలో వాటికి సంబంధించి సరైన ఆధారాలు, అనుమతి పత్రాలు తప్పనిసరి ఉండాలని లేనిపక్షంలో సీజ్ చేస్తామని చెప్పారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేవరకు ఎన్నికల కోడ్ పక్కాగా అమలు చేస్తామని, నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ వెంకట్ నారాయణ అన్నారు.

# సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శిగా మిట్టపల్లి పాండు



ఆలేరు, అక్టోబర్ 11(తీన్మార్ న్యూస్): బిఆర్ఎస్ ఆలేరు నియోజకవర్గ సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శిగా మిట్టపల్లి పాండు గౌడును నియమిస్తూ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి బుధవారం నియామక పత్రం అందజేశారు. తన నియామకానికి సహకరించిన గొంగిడి మహేందర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పాండు గౌడ్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఆలేరులో ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకొని మంత్రిగా చూడాలని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలోనే మాధవి రెడ్డి మకాం

- పాలేరు కాంగ్రెస్ టికెట్ కోసం ప్రయత్నాలు







పాలేరు, అక్టోబర్ 11(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర మహిళా మాజీ ఉపాధ్యక్షురాలు రామా సహాయం మాధవి రెడ్డి గత వారం రోజులుగా ఢిల్లీలోనే మకాం వేశారు. ఎలాగైనా పాలేరు టికెట్ ను దక్కించుకునేందుకు మాజీ మంత్రి రేణుక చౌదరి అండతో ఆమె ఢిల్లీలో లాబింగ్ చేస్తున్నారనీ సమాచారం. గత నాలుగున్నర ఏళ్లుగా నుండి ఇప్పటి వరకు తను నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలను, కార్యక్రమాలను ఢిల్లీ పెద్దలకు వివరిస్తూ టికెట్ తనకే కేటాయించాలని కోరుతున్నారని తెలుస్తోంది. బీఆర్ఎస్ పాలేరు ఎమ్మెల్యే అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి స్థానికుడు కావడం వల్ల గతంలో గెలుపుకు కీలక పాత్ర పోషించిన విషయం గుర్తు చేస్తుందని నేను కూడా స్థానికురాలుగా ఎమ్మెల్యే కందాళ సామాజిక వర్గం, మహిళగా గుర్తించి టికెట్ కేటాయిస్తే ప్రత్యర్థి పై గెలిచి చూపిస్తానని కూడా ఢిల్లీ పెద్దలకు వివరిస్తుందని ఆమె సన్నిహితులు చెబుతున్నారు. ఇటీవలే ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, కే.మురళీధరన్ ను రేణుక చౌదరి ఆశీస్సులతో మాధవి రెడ్డి ముఖ్య నాయకులను కలుస్తూ వారికి నియోజకవర్గంలోని పరిస్థితులను వివరించింది. ఆమె పాలేరు సీటును ఎలాగైనా దక్కించుకోవాలని చూస్తుందని సమాచారం, మున్ముందు ఏమి జరుగుతుందో వేచి చూడాల్సిందే.

# మా పుట్టుక కాంగ్రెస్ మా చావు కాంగ్రెస్ లోనే

- రాంరెడ్డి వెంకటరెడ్డి ప్రజల గుండెల్లో నిలిచి పోయారు
- కార్యకర్తల ధైర్యం రాంరెడ్డి వెంకట్ రెడ్డి
- ఆత్మీయ సమ్మేళనంలో రాంరెడ్డి శ్రీ చరణ్ రెడ్డి
- పాలేరు నుంచి 4000 పైచిలుకు హాజరు





పాలేరు, అక్టోబర్ 11(తీన్మార్ న్యూస్): చనిపోయిన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహోన్నత వ్యక్తి రాంరెడ్డి వెంకట్ రెడ్డి అని రాష్ట్ర కాంగ్రెస్ యువజన నాయకులు రాంరెడ్డి చరణ్ రెడ్డి అన్నారు. బుధవారం ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం పంచాయతీ పరిధిలోని సత్యనారాయణపురంలో గల టి.సివి రెడ్డి ఫంక్షన్ హాల్ లో పాలేరు అభిమానుల ఆత్మీయ సమ్మేళనం బైరు హరినాథ్ బాబు అధ్యక్షతన నిర్వహించారు. తొలుత అక్కడ ఏర్పాటు చేసిన చిత్రపటానికి పెద్ద ఎత్తున హాజరైన అభిమానులు, నాయకులు పూలు వేసి ఘన నివాళులర్పించారు. అదేవిధంగా రెండు నిమిషాల పాటు మౌనాన్ని పాటించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో చరణ్ రెడ్డి మాట్లాడుతూ కుటుంబ సభ్యులకు కష్టం వచ్చినా ఆగుతారేమోగాని కార్యకర్తకు కష్టం వస్తే అర సెకను కూడా ఆలస్యం చేసేవారు కాదన్నారు. శత్రువు సైతం సాయం కోసం వస్తే కాదు అనకుండా తోడ్పాటుగా నిలిచిన గొప్ప వ్యక్తిని కొనియాడారు. పాలేరు నియోజకవర్గ అభివృద్ధిలో వెంకన్న పాత్ర ఎంతో కీలకమైంది అన్నారు. లంబాడి సోదరీ, సోదరీమణులు వెంకన్న అంటూ ఆప్యాయంగా పిలుచుకునే వారని ఆయన కూడా అదే ఆప్యాయత అనురాగాలను పంచేవారని గుర్తు చేసుకున్నారు. వెంకట్ రెడ్డి అంటే వ్యక్తి కాదు ఓ శక్తి ఇప్పటికీ ఎప్పటికీ ప్రజల గుండెల్లో తన స్థానం పదిలమన్నారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేసిన నాడే మనం ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు. మా పుట్టుక కాంగ్రెస్ మా చావు కూడా కాంగ్రెస్ తోనే ఉంటుందని స్పష్టం చేశారు. అనంతరం అభిమానులు నాయకులు మాట్లాడుతూ రాంరెడ్డి వెంకట్ రెడ్డి తో ఉన్న అనుబంధం, ప్రజలపట్ల ఆయన చూపే నిబద్ధత, గ్రామాల అభివృద్ధికై చేసిన కృషిని యాది చేసుకున్నారు. పాలేరు నియోజకవర్గం నుంచి సుమారు 4000 మంది అభిమానులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు మానుకొండ రాధా కిషోర్, వెంకట్ రెడ్డి అభిమాని నంద్యాల రవీందర్ రెడ్డి, జడ్పిటిసి బెల్లం శ్రీను, మహిళా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు పందిరి పద్మావతి, సర్పంచులు ఎరసాని శివారెడ్డి, ముత్యం చిన్న కృష్ణారావు, గోనే భుజంగ రెడ్డి, మౌనిక, రాజు, గూగులోత్ మోహన్, లోడిగా వెంకటరమణ, ధరావత్ వెంకట్, ఉపేందర్, ఖాదర్ బాబు, ఎంపిటిసి లింగయ్య, పాలేరు నాయకులు మట్ట గురవయ్య, మద్ది వీరారెడ్డి, బోడ వెంకన్న, కందుకూరి వెంకటనారాయణ, కొర్ని సీతారాములు, బానోతు కిషోర్ నాయక్, భూక్య సురేష్ నాయక్, హరి నాయక్, ఆరంపుల రామయ్య, బోయిన వేణు, పాపా నాయక్, బసు నాయక్, మంచా నాయక్, కరీం, శ్రీశైలం, చింతలపాటి రాజశేఖర్, భూక్య రాజేష్, తదితరులు పాల్గొన్నారు.


# యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా పసుల సత్యనారాయణ యదవ్



భువనగిరి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 11(తీన్మార్ న్యూస్): జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా తుర్కపల్లి మండల కేంద్రం నికి చెందిన పసుల సత్యనారాయణ యదవ్ నియమిస్తూ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బర్రె నరేష్ నియామక పత్రం అందజేశారు. నా నియామకానికి సహకరించినా టీపీసీసీ అధ్యక్షులు శ్రీ ఎనముల రేవంత్ రెడ్డి, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి, రాష్ట్ర యువజన అధ్యక్షులు శివసేన రెడ్డి కి, జిల్లా అధ్యక్షులు అండెం సంజీవ్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి -ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎలుగల రాజయ్య, పోతంచెట్టి వెంకన్న, కుడుదల నగేష్, మాజీ ఎమ్మెల్యే జడ్పిటిసి, రాష్ట్ర అధికార ప్రతినిధి బోరెడ్డి అయ్యేద్య రెడ్డి, కల్లూరు రామచంద్రారెడ్డి, తుర్కపల్లి మండల పార్టీ అధ్యక్షురాలు బోరెడ్డి జ్యోతి అయ్యేద్య రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్ లు, నాకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు కృత్షతలు తెలిపివారు. అనంతరం మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ నీ బలోపేతం చేస్తూ వచ్చే ఎన్నికలో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటి మల్లేష్ యాదవ్, దానబోయిన నవీన్, రాజు, ఆకుల వెంకటేష్, సిద్ధులు, గాద మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారత కాంగ్రెస్ తో సాధ్యం

- మల్ రెడ్డి రంగారెడ్డి



ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 11(తీన్మార్ న్యూస్): మహిళా సాధికారత కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని ఎ బ్లాక్ మహిళా కాంగ్రెస్ పార్టీలో వివిధ నియామకపు పత్రాలను టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ మల్ రెడ్డి రంగారెడ్డి అందజేసారు. ఉపాధ్యక్షురాలు గోపగళ్ల సత్య రాణి, ప్రధాన కార్యదర్శి లక్కుమళ్ళ కల్పన నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు, వివిధ అనుబంధ కమిటీల నాయకులు, కార్యకర్తలు, తధితరులు పాల్గొన్నారు.

# మత్స్యాద్రి వేములకొండ అరూరు వద్దు

- మత్స్యాద్రి వేములకొండ ఏర్పాటు కొరకై అఖిలపక్ష నాయకుల అర్ధనగ్న ప్రదర్శన





వలిగొండ, అక్టోబర్ 11(తీన్మార్ న్యూస్): మత్స్యాద్రి వేములకొండ ప్రజల బలమైన ఆకాంక్షను వెక్కిరింతల పాలు చేసిన ఎమ్మెల్యే మరల ఆలోచించి మత్స్యాద్రి వేములకొండ నామకరణం చేయకుంటే భారీ మూల్యం తప్పదనిచ్చరించారు. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం నుండి విభజించి నూతన మండలముగా మత్స్యాద్రి వేములకొండను ప్రకటించాలని వేములకొండ చుట్టుపక్కల గ్రామాల ఆధ్వర్యంలో అఖిలపక్ష నాయకులు గత 14 నెలలకు పైగా ఎటువంటి విమర్శలకు తావివ్వకుండా నిరసన దీక్షలు చేశారు. కొంతమంది స్వార్థపూరితమైన రాజకీయాలు చేసి రాజకీయ స్వలాభం కొరకు మత్స్యాద్రి వేములకొండ మండలం కేంద్రం కాకుండా మత్స్యాద్రి వేములకొండ ఊరికి సంబంధం లేని స్థలంలో రాళ్లు రెప్పలు గుట్టల ప్రాంతంలో ప్రజలే లేని స్థలములో ప్రజలకు ఆమోదయోగ్యంగా లేకుండా కొంతమంది లబ్ది కొరకే ఈ నిర్ణయం తీసుకున్నారు. అయితే ఇటీవలే మత్స్యాద్రి వేములకొండ అరూరు మండలం అనే పేరుతో గెజిట్ విడుదల చేసి వేములకొండ గ్రామ ప్రజలను నిరాశకు గురి చేశారు. ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి మళ్ళీ మండల విషయంలో పునరాలోచన చేసి మత్స్యాద్రి వేములకొండ పేరుతోనే నామకరణం చేయాలని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం సాక్షిగా వేములకొండలో అర్ధ నగ్న ప్రదర్శన నిర్వహించారు. మత్స్యాద్రి వేములకొండ మండలం ప్రకటిస్తారని ఆశతో ఎదురుచూస్తున్న వేములకొండ అఖిలపక్ష నాయకులకు నిరాశమిగిల్చారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు వివిధ గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, మహిళలు, యువకులు, భారీ ఎత్తున పాల్గొన్నారు.

# బాలికల దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు







ఖమ్మం జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 11(తీన్మార్ న్యూస్): అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా కైలాస సత్యర్థి చిల్డ్రన్ ఫౌండేషన్ మరియు ఎయిడ్ సేవా సంస్థ ఆధ్వర్యంలో లక్ష్మీపురం కేజీబీవీ స్కూల్, కళాశాలలో మరియు చిరుమర్రి హైస్కూల్లో విద్యార్థులకు అవగాహన సదస్సు & ర్యాలీ నిర్వహించి, బాలికల మీద జరుగుతున్నటువంటి అత్యాచారాలు మీద బాలలకు అవగాహన కల్పించి ప్లెడ్జ్ చేహించారు. ప్రభుత్వ అందించే సంక్షేమ పథకాల గురించి బాలికలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి వివరించి బాల్య వివాహాలు చేసుకోవడం వలన జరిగే నష్టాలు ఫోన్ వాడకం మరియు నష్టం సైబర్ క్రైమ్ బాలికలు బాలలు కు వివరించి ర్యాలీ నిర్వహించారు. రోజువారి తీసుకోవాల్సిన ఆహారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ వారు మరియు అంగన్వాడి సూపర్వైజర్ బాలబాలకును ద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్వో ఇందిరా, స్కూల్ హెచ్ఎం ఎన్ వి కే ప్రసాద్, అంగన్వాడి సూపర్వైజర్ సావిత్రి, ఏఐడి సిఎంఎస్ చింతమాల పాపయ్య, ఆంటీ హెూమ్ అండ్ ట్రాఫికింగ్ కానిస్టేబుల్ నరసింహారావు, గ్రామపంచాయతీ సెక్రటరీ స్వర్ణలత, రాంబాబు, ప్రజ్వల యువజన సంఘం వాలంటీర్ అబ్బురి హరీష్, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మద్దతు ధర పెంచి ప్రకటించాలి

- పత్తి క్వింటాకి 10 వెల రూపాయలు
- వరికి 3500 రూపాయలు
- తహశీల్దార్ కార్యాలయం ముందు న్యూ డెమోక్రసీ, ఏఐకేఎంఎస్ ధర్నా




ఆలేరు, అక్టోబర్ 11(తీన్మార్ న్యూస్): అనేక విధాలుగా శ్రమ చేస్తూ, వేలకు వేలు ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల వద్ద మిత్తీలకు అప్పులు చేసి, పెట్టుబడులు పెట్టిన రైతులు పండించిన పత్తి పంటకు క్వింటాలుకు పదివేలు, వరి క్వింటాలుకు ముప్పది అయిదు వందలు మద్దతు ధర చెల్లించాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్, ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిరబోయిన రాజయ్య లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. బుదవారం నాడు ఆలేరు తహశీల్దార్ కార్యాలయం ముందు సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ కు డిమాండ్స్ తో కూడిన పత్రాన్ని సమర్పించడం, తహశీల్దార్ జిల్లా కలెక్టర్ కు పంపిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా జనార్ధన్, రాజయ్య లు మాట్లాడుతూ, ఖరీఫ్ వరి కోతలు ప్రారంభమై, పత్తి పంట రైతుల వద్దకు చేరి, పదిహేను రోజులు కావస్తున్నప్పటికి ప్రభుత్వం నేటికీ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడం వల్ల, ముందుగా కోసిన వరి ధాన్యంను, పత్తి పంటను మధ్య దళారులు అతి తక్కువ ధరకు కొనడం మూలంగా, రైతులు లబోదిబో మంటున్న ఇబ్బందికరమైన పరిస్థితికి రైతులు నెట్టబడుతున్నారని, ప్రభుత్వమే సకాలంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తే రైతులు, దోపిడీకి గురైయ్యే వాళ్ళు కాదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి బేజాగడి కుమార్, పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.సీత, జిల్లా పీఓడబ్ల్యూ నాయకురాలు తమ్మడి మాధవి, పద్మ శశిరేఖ, తమ్మడి ఉమా, ప్రజా సంఘాల నాయకులు పిన్నపు రెడ్డి రాఘవ రెడ్డి, పద్మ సుదర్శన్, బర్మబాబు, తమ్మడి అంజయ్య, ఇక్కిరి కుమార్, గుండు బిక్షపతి, సాదుల శ్రీకాంత్, కర్రెస్వామి, శిఖిలం వెంకటేష్, ఊరడి రామచంద్రు, కటికమోజు రాములు, కొమ్మిడి గోపాల్ రెడ్డి, తమ్మడి రమేష్, ఆర్.ఉదయ్, తమ్మడి మీనయ్య, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ సేవాధికర సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు






భువనగిరి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 11(తీన్మార్ న్యూస్): అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా భువనగిరి పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో బాలికా హక్కులు, రక్షణ, బాల్య వివాహల నిషేధం, బాలికల హక్కులపై కల్పించిన జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ పథకము, బాలికా రక్షణ మొదలగు అంశాల పైన న్యాయ విజ్ఞాన సదస్సును జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె.మారుతీ దేవి, కార్యదర్శి మరియు భువనగిరి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి కె.మురళీమోహన్ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు అధ్యక్షులు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కే మారుతి దేవి మాట్లాడుతూ బాలికల యొక్క విద్య మరియు వారి రక్షణ, ప్రగతి సాధికారతకు అందరూ కృషి చేయాలని, బాల్యవివాహాలను అరికట్టాలని, బాలికలు ఎటువంటి ప్రలోభాలకు లోను కాకూడదని తెలిపి, పోక్సో చట్టాలు, శిక్షలు విశదీకరించి, బాలికలచే బాల్య వివాహల నిషేదిస్థామని అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. భువనగిరి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి మరియు కార్యదర్శి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కె.మురళీ మోహన్ మాట్లాడుతూ బాలిక హక్కులను కాపాడడానికి ప్రతి ఒక్కరు కూడా కృషి చేయాలని ఏదేని సమస్య ఉన్నట్లయితే న్యాయ సేవా సంస్థను ఆశ్రయించవచ్చని బాలికలు వారికి రక్షణ అవసరమైనప్పుడు పోలీసు వారిని మరియు చైల్డ్ లైన్ వారిని టోల్ ఫ్రీ నెంబరుకు ఫోన్ చేసి సత్వర రక్షణ పొందాలని తెలియజేశారు. భువనగిరి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు నాగారం అంజయ్య మాట్లాడుతూ బాలికా సంరక్షణ ధ్యేయంగా సంఘంలో ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులతో పాటు కృషి చేయాలని, ఆడబిడ్డను కాపాడుకోవాలని, సంఘంలో బాలిక అనే వివక్షత చూపించకూడదని, గర్భస్థ శిశువు పిండ నిర్ధారణ పరీక్షలకు పాల్పడితే నేరమని అటువంటి చర్యలకు శిక్షలు తప్పవని తెలియజేశారు. జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్ జోసెఫ్, మండల విద్యాధికారి నాగవర్ధన్ రెడ్డిలు మరియు పాఠశాల ప్రిన్సిపాల్ నర్సింహులు బాలికలు భారత సంస్కృతీకి, కుటుంబ వ్యవస్థకి, దేశ అభివృద్ధికి కీర్తి శిఖరాలని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, బాలికలు, పారా లీగల్ వాలంటీర్ కొడారి వెంకటేశం పాల్గొన్నారు. పారా లీగల్ వాలంటీర్లు ఇతర పాఠశాలలో కూడా రాంబాయి, మల్లేశం, శ్రీశైలం పాల్గొని బాల్యవివాహాన్ని అరికట్టేటట్టుగా ప్రతిజ్ఞ చేయించారు.

# క్షేత్రస్థాయిలో ఎన్నికల టీములు పకడ్బందీగా విధులు

**– జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టరు టి.వినయ్ కృష్ణారెడ్డి**









భువనగిరి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 11(తీన్మార్ న్యూస్): గుండాల మండల కేంద్రంలో ఫ్లయింగ్ స్క్వాడ్ టీముల పనితీరును తనిఖీ చేశారు. అనంతరం 260, 261,262 నెంబరు పోలింగ్ స్టేషన్లను పరిశీలించి ర్యాంపు, త్రాగునీటి వసతి, విద్యుత్, టాయ్లెట్స్, వసతులను పరిశీలించారు. వెంట తహశీలుదారు జలకుమారి, అధికారులు ఉన్నారు. అనంతరం ఆత్మకూర్ ఎం.మండలం తహశీలుదారు కార్యాలయాన్ని సందర్శించి దరఖాస్తుల వివరాలను పరిశీలించి పెండింగ్ లేకుండా నిర్ణీత సమయంలోగా దరఖాస్తులను పరిష్కరించాలని ఆదేశించారు. కాప్రాయిపల్లి వద్ద స్టాటిస్టికల్ సర్వైవల్ టీము పనితీరును తనిఖీ చేశారు. రాయపల్లి గ్రామంలో 278 పోలింగ్ స్టేషన్ తనిఖీ చేసి వసతులను పరిశీలించారు. కార్యక్రమంలో తహశీలుదారు ఆండాళు, ఎండిఓ యాదగిరి, అధికారులు ఉన్నారు. క్షేత్రస్థాయిలో టీములు పకడ్బందీగా విధులు నిర్వహించాలని, ఎన్నికల నిబంధనలను తూచ తప్పకుండా పాటించాలని ఆదేశించారు.

# జిల్లాలో ఎన్నికల నిబంధనలను పటిష్టంగా అమలు

**– చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి**

**–జిల్లా కలెక్టరు టి.వినయ్ కృష్ణారెడ్డి ప్రకటన**










భువనగిరి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 11(తీన్మార్ న్యూస్): మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎంసిసి ననుసరించి జిల్లాలో పబ్లిక్ స్థలాలలో 3025 వాల్ పెయింటింగ్స్, 5440 పోస్టర్స్, 5399 బ్యానర్స్, ఇతర చోట్ల 4504, అలాగే ప్రయివేటు స్థలాలకు సంబంధించి 1834 వాల్ పెయింటింగ్స్, 1776 పోస్టర్స్, 994 బ్యానర్స్ , ఇతర చోట్ల 649 తొలగించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈరోజు 10 వేల రూపాయల విలువ గల మద్యం తయారీకి నిల్వ చేసిన 100 లీటర్ల అక్రమ బెల్లం పానకం, లైసెన్సు లేకుండా అమ్ముతున్న 67 వేల 500 రూపాయల విలువ గల 900 లీటర్ల కల్లు, అక్రమంగా అమ్ముతున్న 44 వేల 395 రూపాయల విలువ గల 71 లీటర్ల మద్యం స్వాధీనపరచుకోవడం జరిగిందని, 22 మందిని బైండోవర్ చేశామని, అందులో ఒకరు ఉల్లంఘనకు పాల్పడినందున 30 వేల రూపాయల జరిమానా విధించడం జరిగిందని తెలిపారు.

# బాలరక్షాభవన్ లో అంతర్జాతీయ బాలికల దినోత్సవ వేడుకలు





భువనగిరి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 11(తీన్మార్ న్యూస్): జిల్లా బాలరక్షాభవన్, భువనగిరి నందు ఘనంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవం నిర్వహించారు. ఇట్టి వేడుకకు ముఖ్య అతిథిగా జిల్లా సంక్షేమ అధికారిని, మహిళాబివృద్ది శిశు సంక్షేమ శాఖ, పాల్గొని మాట్లాడుతూ, జిల్లాలో లింగ వివక్షత నిర్మూలన అనేది మన ఇంటి నుండే మార్పు రావాలని తెలిపారు. బాల్య వివాహాల నిర్మూలన, ఆడ పిల్లల పై అత్యాచారాలు నిర్మూలన అనేది ప్రతి ఒక్కరూ బాధ్యతగా బావించి ఇందుకు సహకరించాలని తెలిపారు. ఎక్కడైనా బాలికా వివక్షతకు గురైతే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కు కాల్ చేసి సహాయం పొందగలరని తెలిపారు. అదేవిధంగా ఇట్టి కార్యక్రమం లో గోడ పత్రికా ఆవిష్కరించారు. జిల్లా సంక్షేమ సమితి చైర్మన్ బండారు జయశ్రీ మాట్లాడుతూ ఆడ పిల్లల పై వివక్షత నిర్మూలనకు ప్రతి ఒక్కరూ తోడ్పాటునందించ గలరని తెలిపారు, వివక్షత నిర్మూలించినప్పుడే సమాజాబివృద్ది జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా జిల్లా బాలల పరిరక్షణ అధికారి పులుగుజ్జు సైదులు మాట్లాడుతూ బాలికా రక్షణ కొరకు జిల్లాలో గత సంవత్సరం నుండి ప్రణాళికా బద్దంగా కలెక్టర్ ఆదేశాల మేరకు స్నేహిత కార్యక్రమం ద్వారా అవగాహన కల్పిస్తున్నాం అని తెలిపారు. ఇక ముందు కూడా బాలికా పరిరక్షణ కొరకు కమిటీలు ఏర్పాటు చేసి రక్షణ చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఇట్టి కార్యక్రమం లో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు రుద్రమదేవి, శివరాజ్, బాల రక్షా భవన్ కో ఆర్డినేటర్ చందనేశ్వరి, సఖి సెంటర్ నిర్వాహకురాలు పామీలా, యాక్షణేయిడ్ సమస్త నిర్వాహకులు ఇర్ఫాన్, హాబ్ కోఆర్డినేట్ హారిక, అలివేలు, లలిత, చైల్డ్ లైన్ కోఆర్డినేట్ దశరథ, తదితరులు పాల్గొన్నారు.




# పకడ్బందీగా తనిఖీలు

**– ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

**– అధికారుల హెచ్చరికలు జారీ**





భువనగిరి జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 11(తీన్మార్ న్యూస్):జిల్లాలోని రామన్నపేట మండల కేంద్రంలో పకడ్బందీగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. మండల కేంద్రంలో ఎంపీడీవో బృందం, పోలీసుల తనిఖీలు ముమ్మరం చేశారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బుధవారం రామన్నపేట చెక్ పోస్ట్ ఏర్పాటులో భువనగిరి నుండి చిట్యాల అటూ ఇటుగా వెళ్తున్న, అను మానాస్పదంగా కనిపించే అన్ని వాహనాలను తనిఖీలు నిర్వహి స్తున్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జి.జెలెందర్ రెడ్డి, ఎస్ఐ లక్ష్మయ్య, రామన్నపేట మేజర్ గ్రామ పంచాయితీ కార్యదర్శి ఖధీర్, గ్రామపంచాయితీ సిబ్బంది, పోలీస్‌సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికల సంఘం తీసుకోవలసిన కఠిన చర్యలు

**– అవినీతి, అధికార దుర్వినియోగం, రాజ్యాంగ ఉల్లంఘనల పైన ఉక్కుపాదం మోపాలి**

**– ఓటర్ల ప్రలోభాలపై కఠిన చర్యలతో ఈసీ తన సత్తా చాటుకోవాలి**

**– ఆ దృఢ నిర్ణయం తెలంగాణతోనే మొదలు కావాలి**

తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియను ప్రారంభిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం 9 అక్టోబర్ 2023 సోమవారం రోజున షెడ్యూల్ ను విడుదల చేసిన విషయం మనందరికీ తెలిసిందే, నవంబర్ 3 తో నోటిఫికేషన్ విడుదల కాగా ఎన్నికల ప్రక్రియ నవంబర్ 30 ముగిసిపోతే డిసెంబర్ 3 తేదీన ఐదు రాష్ట్రాల ఫలితాలతో పాటు తెలంగాణలో కూడా వెలువరించడానికి తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. గతంలో జరిగిన ఎన్నికలకు భిన్నంగా, అవినీతికి తావు లేకుండా,రాజకీయ పార్టీలు ప్రజలను ప్రలోభాలకు గురి చేయకుండా, అధికారం పార్టీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన తర్వాత అధికార అరాచకాలకు సిద్ధపడకుండా కట్టుదిట్టం చేయాల్సిన అవసరం ఉన్నది. అదే సందర్భంలో సభలు నిర్వహించి పెద్ద మొత్తంలో మద్యం, డబ్బు పంపిణీకి రాజకీయ పార్టీలు కుట్రలు పన్నే అవకాశం మెండుగా ఉన్న నేపథ్యంలో ఎన్నికల సంఘం అధికారాలను మరింత ఎక్కువగా వినియోగించుకొని సమర్థవంతంగా నిర్వహించడానికి పూనుకోవడం ద్వారా 1990–95 ప్రాంతంలో పనిచేసిన ప్రధాన కమిషనర్ టిఎన్ శేషన్ గుర్తుకు వచ్చేలా చురుకైన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఎన్నికల సంఘం పైన ఉన్నది. మొక్కుబడి నిర్ణయాలు, చూసి చూడనట్లు వ్యవహరించడం, దొంగలను కాపాడడం, అధికార పార్టీ పట్ల అనుకూల వైఖరిని ప్రదర్శించడం వంటి చర్యలకు తావు లేకుండా పనిచేస్తుందని ఆశిద్దాం. ఇది రాజ్యాంగబద్ధంగా ఎన్నికల్లో ప్రజలకు దక్కాల్సిన న్యాయమైన వాటా, అదే సందర్భంలో రాజ్యాంగ బద్ధంగా ఎన్నికల సంఘం బాధ్యత కూడా ఈ సందర్భంగా ఎన్నికల సంఘం తన ప్రకటనలో ఉచితాలు నగదు చేరవేతను అరికట్టేందుకు తనిఖీలు చేపట్టాలని, రాజకీయ పార్టీలు ఎన్నికల నిర్వహణ కోసం చేసే ఖర్చు పైన నిఘా ఉంచాలని ముఖ్యంగా కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ వెల్లడించిన అభిప్రాయం మాట వరసకు మాత్రమే కాకుండా అక్షరాలా 100% ఆచరణలో చూపించి తన నిబద్ధతను చిత్తశుద్ధిని చాటుకోవాలి. రాజ్యాంగబద్ధ సంస్థగా ఎన్నికల సంఘం యొక్క సమర్థతను ప్రతి పౌరుడు కూడా ప్రశ్నించే అవకాశం ఉన్నందున విమర్శకు, వైఫల్యానికి, లొసుగులకు, వివక్షతకు తావు లేకుండా నేరగాళ్లపై నేరాలపై ఉక్కుపాదం మోపడమే తన బాధ్యతగా గుర్తిస్తే ప్రస్తుత తరంతో పాటు రాబోయే తరాలు కూడా జ్ఞాపకం ఉంచుకునే అవకాశం ఉంటుంది.

**ప్రకటనవేల పరిశీలన అంశాలు కొన్ని**

ప్రస్తుత అధికార పార్టీకి చెందిన శాసనసభ్యులు ఎందరో 2018 ఎన్నికల సందర్భంగా సమర్పించిన అఫిడవిట్ల లో అనేక కాలమ్ లు పూర్తి చేయకుండా తప్పుడు సమాచారం ఇచ్చిన కారణంగా హైకోర్టులో పెండింగ్లో ఉన్న విషయం కొందరి ఎన్నిక రద్దు చేస్తూ తీసుకున్న నిర్ణయాలు మన ప్రజాస్వామిక వ్యవస్థకు, ఎన్నికల సంఘ అసమర్థతకు, రాజకీయ పార్టీల దిగజారుడుతనానికి కొలమానంగా భావించవచ్చు. ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఒక ప్రకటన చేస్తూ ఎమ్మెల్యే అభ్యర్థులు ప్రతి కాలం ఇకపై తప్పనిసరిగా పూర్తి చేయాలని లేకుంటే ఆ అభ్యర్థి నామినేషన్ను తిరస్కరిస్తామని చేసిన హెచ్చరిక అక్షరాల అమలు చేసితీరాలి. లేకుంటే ప్రస్తుతం హైకోర్టులో ఉన్నటువంటి కేసులు మళ్లీమళ్లీ పునరావృతమైతే అప్పుడు న్యాయవ్యవస్థ, ఎన్నికల సంఘం, అధికారులు నేరస్తులుగా మిగిలిపోయే ప్రమాదం ఉంటుంది. రాజకీయ పార్టీలు తమ ప్రచారంలో భాగంగా మేనిఫెస్టోలను ప్రకటించుకొని కొనసాగిస్తే అభ్యంతరం లేదు కానీ ఒకవైపు ఎన్నికల సంఘం హెచ్చరించిన వెంటనే రాష్ట్ర ఆర్థిక మంత్రి పెన్షన్ల పెంపు, గ్యాస్ ధర తగ్గింపు పైన రేపో మాపో సీఎం కేసీఆర్ శుభవార్త చెబుతారని ప్రకటించడం ఎన్నికల నియమావళిని ఉల్లంఘించడమే అవుతుంది. వాస్తవంగా ఎన్నికల షెడ్యూలు ప్రకటించిన తర్వాత మాత్రమే రాజకీయ పార్టీలు సభలు సమావేశాలు నిర్వహించుకుంటూ ప్రచారాన్ని నిర్వహించాలి కానీ గత ఆరు మాసాలుగా పార్టీలు మోసపూరిత వైఖరితో ప్రలోభాలు వాగ్దానాల పేరుతో ప్రజలను బానిసలుగా మార్చిన విషయాన్ని ఎన్నికల సంఘం దృష్టిలో ఉంచుకోవాలి. ఈ సందర్భంలో ఇప్పటికే ఎన్నికల సమరానికి బిఆర్ఎస్ సిద్ధమైనదని, కాంగ్రెస్ మాత్రం అస్త్ర సన్యాసం చేసిందని , బిజెపి పార్టీ కాడి పడేసిందని, కేవలం బారాస మాత్రమే సెంచరీ కొడుతుందని, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ఏకపక్షంగా అనే జరుగుతాయని రాష్ట్ర పరిశ్రమల మంత్రి కేటీఆర్ ప్రకటించడం పార్టీ ప్రచారం లాగా కాకుండా ఇతర పార్టీల పైన అక్కసు వెళ్లబుచ్చుకున్నట్లు ఉన్నది ఇది కూడా రాజ్యాంగ విరుద్ధమే. ఇలాంటి అంశాల పైన ఎన్నికల సంఘం దృష్టి పెట్టి ఘర్షణలకు తావు లేకుండా కట్టడి చేయవలసిన అవసరం చాలా ఉన్నది. సంక్షేమ పథకాలను వేగవంతం చేసే బదులు కాలయాపన చేస్తూ అధికారులకు బదులు శాసనసభ్యులు నిర్ణయం తీసుకోవడం వంటి దుష్ట సంప్రదాయం కారణంగా లక్షలాది మంది గృహలక్ష్మి పథకానికి అర్హులు కాకుండా పోవడం జరిగింది. 4లక్షల మందిని ఎంపిక చేయాలని ఆలోచిస్తే 1,75,000 మందికి మాత్రమే మంజూరు పత్రాలు అందించినట్టు తెలుస్తుంటే ఇక మిగతా రెండు లక్షల 25 వేల మంది భవిష్యత్తు అగమ్య గోచరమే కదా! ఆర్టీసీ ఉద్యోగుల విలీనం ప్రక్రియ పూర్తి కాకపోగా 2017, 21 వేతన సవరణలు పూర్తి చేయని కారణంగా ఇందిరా పార్క్ దగ్గర ధర్నాలు నిర్వహించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ప్రభుత్వం త్వర త్వరగా నిర్ణయం తీసుకోకపోవడం గవర్నర్ ను బాధ్యురాలిని చేసి నిందించినప్పటికీ తప్పించుకునే ధోరణి కారణంగా ఆర్టీసీ వేతన సవరణ ఆశలు గల్లంతయినట్లుగా బాధ్యులు ఆరోపిస్తున్నారు. ఇక గత 17 రోజులుగా నిరవధిక సమ్మెను చేసి తమ కనీస హక్కుల కోసం పోరాడుతున్న ఆశ వర్కర్లు 9 అక్టోబర్ 2023 సోమవారం రోజున హైదరాబాదులోని కోటి ఉమెన్స్ కళాశాల చౌరస్తాలో బైటాయించి ఆందోళన చేపట్టినప్పటికీ స్పందించని ప్రభుత్వం అంగన్వాడి, గ్రామపంచాయతీ కార్మికులు, సిపిఎస్ వంటి చిరు ఉద్యోగుల పైన నిర్లక్ష్యం వహించడం కూడా భవిష్యత్తు ఎన్నికల్లో బారాస పైన ప్రభావం పడే అవకాశం ఉన్నది. ఇప్పటికీ టికెట్ రాని సీనియర్ నాయకులకు, అధికార పార్టీలోకి వలస వస్తున్న వారికి నామినేటెడ్ పోస్టుల హామీ ఇవ్వడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. ఇది కూడా ఉల్లంఘనే. ఇలాంటి ప్రకటనల పట్ల నిఘా వేయవలసిన అవసరం ఎన్నికల సంఘానికి ఎక్కువగా ఉన్నది. ఇక నోటిఫికేషన్ విడుదలైన రోజుననే రాష్ట్ర మంత్రి ముఖ్యమంత్రిని ప్రస్తావిస్తూ రేపు మాపో పులి బయటకు వస్తుందని, ఇక తోడేళ్లన్ని తొర్రలోకి వెళ్లాల్సిందేనని, మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ కావడం పక్కా అని, 60 ఏళ్లలో జరగని అభివృద్ధి 9 ఏళ్లలో చేసి చూపించామని, విపక్షాల హామీలకు ఆగం కావద్దని చేసిన ఎన్నికల ప్రకటన కూడా సాఫీగా సాగవలసిన ప్రజా రాజకీయాలను రెచ్చగొట్టే విధంగా ఉన్నది. ఇలాంటి వందలాది సంఘటనలు అనునిత్యం జరుగుతూనే ఉంటాయి ఎన్నికల సంఘం కేవలం షెడ్యూల్ విడుదల చేసి నిరంతరం నిఘా వేయకుండా, క్షణక్షణానికి వారి మనుగడను ప్రశ్నించకుండా, పోనీలే అనే దాటవేత ధోరణి గనుక ప్రదర్శిస్తే కచ్చితంగా ఈసారి తెలంగాణ రాష్ట్ర ఎన్నికల నిర్వహణ వైఫల్యం పై ఎన్నికల సంఘం నిందను మూట కట్టుకోవలసి వస్తుంది. ఎందుకంటే అధికార పార్టీతో సహా అన్ని రాజకీయ పార్టీలు కూడా ప్రలోభాలు వాగ్దానాలు రెచ్చగొట్టే ప్రకటనలు డబ్బు సంచులను పంచడానికి సిద్ధంగా ఉన్న నిపుణులు అని తెలిసిన విషయమే. కనుక అలాంటి వారి పైన ఉక్కు పాదం మోపాలి అంటే ఎన్నికల సంఘం తన శక్తి యుక్తిని కూడగట్టుకుని, అధికార యంత్రాంగాన్ని పోలీసు బలగాలను గుప్పిట్లో పెట్టుకుని, ఎలాంటి వివక్షతకు తావు లేకుండా కొరడా ఝు ళిపించాలి. దోషులని తేలితే వెంట వెంటనే చట్టం ముందు నిలబెట్టి కారాగారానికి పంపించాలి. ఆ రకమైన నిర్ణయం జరిగితే తప్ప ఎన్నికలలో సంస్కరణ ప్రక్షాళన సాధ్యం కాదు. ఇవాళ ప్రజలు రాజకీయ పార్టీలు బలవంతంగానో బుజ్జగించో ఇస్తున్నటువంటి మద్యం డబ్బుకు కొంతవరకు అలవాటు పడవచ్చు కానీ రాజకీయ పార్టీలు పంపిణీ చేయకుండా తమ సిద్ధాంతాన్ని ప్రచారం మాత్రమే చేసుకుంటే కచ్చితంగా ఓటర్లు కూడా మారుతారు. తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఏ రకంగానూ వెనుకడుగు వేయరు అనేది గతంలో జరిగిన సంఘటన ద్వారా మనం నిర్ధారణకు రావచ్చు. ఇప్పటికీ పెద్ద మనుషులు ఓటు వేయకపోతే చనిపోయిన వారితో సమానం అని అంటున్నారంటే వాళ్లు డబ్బు కోసం కాకుండా తమ మనుగడను అర్థం చేసుకున్నట్లే కదా ! ఇక ఈనెల 15వ తేదీ నుండి ముఖ్యమంత్రి రంగంలోకి దిగుతూ రోజుకు రెండు మూడు బహిరంగ సభలను కవర్ చేయడానికి సిద్ధపడినట్లుగా ప్రకటన వెలువడితే, అంతే స్థాయిలో ప్రతిపక్షాలు కూడా విచ్చలవిడిగా బహిరంగ సభలు నిర్వహించడానికి సిద్ధమవుతున్నాయి. ఈ విషయంలో ఎవరికీ అభ్యంతరం లేదు కానీ ప్రభుత్వ పక్షాన కాకుండా పార్టీ అధ్యక్షుల హోదాలో మాత్రమే ప్రభుత్వ వాహనాలను వినియోగించుకోకుండా అధికార యంత్రాంగం పోలీసు బలగాలకు పరిమితం చేస్తూ ప్రతిపక్షాల మాదిరిగానే ప్రచారం సాగించినట్లయితే అది నిజాయితీకి మారుపేరుగా ఉంటుంది అనేది ప్రజలు ఆకాంక్షిస్తున్న ఒక వాదన. ఈ అంశాన్ని కూడా ఎన్నికల సంఘం పరిశీలించి అధికార వనరులను పరిమితం చేయడం ద్వారా కనీస రక్షణ బలగాలను మాత్రమే అనుమతిస్తూ నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టాలి. ఎన్నికల ప్రక్షాళన,రాజకీయ పార్టీల ప్రక్షాళన, ప్రజలు ఓటర్ల మనస్తత్వ ప్రక్షాళన కూడా తెలంగాణ ఎన్నికల తోనే ప్రారంభం కావాలని కోరుకుందాం. అందుకు ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ప్రతి ఒక్కరు కూడా సహకరించాలని విజ్ఞప్తి చేస్తూ.....



ముత్యాల రమేష్, జర్నలిస్ట్

# కొత్త పంచాయతీలు.. ప్రగతికి దూరం

మహబూబ్‌నగర్ : ప్రజలకు పాలనను మరింత చేరువ చేసి పల్లె ప్రగతికి బా టలు వేసేందుకు ప్రభుత్వం కొత్త పంచాయతీలను ఏర్పాటు చేసింది. ఎన్నికలు నిర్వహించి కార్యవర్గాన్ని, పంచాయతీకి కార్యదర్శులను నియమించారు. ఇంతవరకు బాగానే ఉన్నా కొత్త పంచాయతీలకు వసతులు కల్పించటం, అభివృద్ధి పనులు చేపట్టటంపై దృష్టి సారించటం లేదు. నారాయణపేట జిల్లాలో 182 పంచాయతీలు ఉండగా నాలుగేళ్ల కిందట 98 కొత్తగా ఏర్పాటు చేశారు. మౌలిక వసతుల కల్పనకు నిధులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పంచా యతీలకు సొంత భవనాలు లేక ఇబ్బంది పడుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో చెట్ల కింద, ప్రభుత్వ పాఠశాల భవనాల్లో సమావేశాలు నిర్వహించుకుంటున్నారు.

మంజూరైన నిధులు నిర్వహణకే..: గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను క్రమం తప్పకుండా చేపట్టేందుకు ప్రతి పంచాయతీకి ట్రాక్టర్, ట్రాలీ, నీటి ట్యాంకర్ కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందుకు అనేక పంచాయతీలు ఏడాది పాటు వచ్చిన అభివృద్ధి నిధులతో వాటి ని కొనుగోలు చేశారు. మరి కొన్ని పంచాయతీలు నెలనెలా వాయిదాలు చెల్లించే విధంగా పలు బ్యాంకుల నుంచి రుణ సదుపాయాన్ని పొందారు. ప్రతి నెల వాయిదాలతో పాటు వాటి నిర్వహణ భారం సర్పంచులపై పడుతుంది. తండాలు, చిన్న పంచాయతీలకు వస్తున్న నిధుల నిర్వహణ ఖర్చు లకే సరిపోవటంతో అభివృద్ధి పనులు చేప్టలేక పోతున్నామని సర్పంచులు వాపోతున్నారు. కేంద్రం ఇచ్చే 15వ ఆర్థికసంఘం, రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సంఘం నిధులు తప్ప ఇతర వనరుల్లేని చిన్న పంచాయతీలకు గరిష్ఠంగా ఈ నిధులతో ఏడాదికి వచ్చే నిధులలో ట్రాక్టర్, ట్రాలీ ట్యాంకర్ల నిర్వహణ, మల్టీపర్పస్ వేతనాలు, డీజిల్ ఖర్చు, ట్రాక్టర్ కిస్తులు, మరమ్మతు కోసం ఏడాదికి కనీసం ఆరేడు లక్షల ఖర్చు అవుతుంది. దీంతో ఇతర పనులు ఆశించిన రీతిలో చేయలేకపోతున్నామని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్న పంచాయతీలకు ఏడాదికి రూ.ఆరు లక్షలు మాత్రమే మంజూరవుతున్నాయి. మద్దూరు మండలంలోని భీంపూర్‌లో చిన్నగదిలో సమావేశాలు నిర్వహిస్తున్నారు. అచ్చంపల్లిలో నిధుల కొరతతో గ్రామంలో వీధి రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. మద్దూరు మండలంలోని వివిధ గ్రామాలకు జాతీయ ఉపాధిహామీ పథకం ద్వారా ఇటీవల 28 కొత్త పంచాయతీ భవనాలు మంజూరైయ్యాయి. పనుల ప్రారంభం కావలసి



ఉంది. కొత్తపల్లి మండలంలోని ఎక్కామేడ్‌లో కాల్వలు లేక రోడ్లపై మురుగు పారుతుంది. వీధి రహదారులు అధ్వానంగా తయారై రాకపోకలకు ఇబ్బంది ఏర్పడుతుంది. ఉట్కూర్ మండలంలోని కొత్తపల్లి పంచాయతీలో భవనం లేక గుడి దగ్గర సమావేశాలు నిర్వహించుకుంటు న్నారు. కొత్తగా ఏర్పాటైన సమిస్తాపూర్ అద్దె భవనం లేక చెట్ల కింద సమావేశాలు నిర్వహిస్తున్నారు. కోస్గి మండలంలోని అప్పాయిపల్లి, కుమ్మరికుంటతండా, పీసీ తండా, సారంగరావుపల్లి కొత్తగా ఏర్పాటైన పంచాయతీల్లో భవనాలు లేక చెట్లకింద, పాఠశాల భవనాల్లో సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఆయా గ్రామాల్లో కాల్వలు లేక రోడ్లపై మురుగు నీరు పారుతోంది. దామరగిద్ద మండలంలోని యల్సన్‌పల్లి, చాకల్‌వానిపల్లి, ముస్తాపేట్ గ్రామాల్లో పంచాయతీ భవనాలు లేక ఇబ్బంది పడుతున్నారు. ఆయా గ్రామాల్లో నిధుల కొరతతో ప్రజలు సమస్యలతో ఇబ్బంది పడుతు న్నారు. కొత్తగా ఎన్నికైన పంచాయతీని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఎన్నిక ల్లో పోటీ చేసి సర్పంచిగా ఎన్నికయ్యాను. గ్రామానికి వచ్చిన నిధులతో ట్రాక్టర్, ట్రాలీ, ట్యాంకర్ కొనుగోలు చేశాం. పంచాయతీకి వచ్చిన నిధులు నిర్వహణ ఖర్చులకే సరిపోతున్నాయి. అభివృద్ధి పనులు చేపట్టడం లేదు. గ్రామంలో అనేక విధుల్లో మురుగు కాల్వలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం కొత్త పంచాయతీలకు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలి.మా గ్రామం కొత్తగా పంచాయతీ చేయటంతో ఎంతో సంతోషించాము. నాలుగేళ్లు గడిచినా ప్రత్యేక నిధులు లేక అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం. గ్రామంలో ఒక్క కాల్వ లేక ఇళ్ల నుంచి వచ్చే మురుగు నీరు రోడ్లపై పారుతుంది

## గుడిసెలు వేసుకున్న పేదలందరికీ

# పట్టాలు ఇవ్వాలి సీపీఐ(ఎం)

బోధన్:తరాలు మారినా పేదల బతుకులు మారలేవని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మల్లు లక్ష్మి అన్నారు. 50 ఏండ్లుగా పేదలు కిరాయి ఇండ్లల్లోనే నివసిస్తున్నారని, పాలకులు వారికి కనీసం 120 గజాల ఇంటి స్థలం కేటాయించకపోవడం దారుణమని అన్నారు. నెహ్రూనగర్‌లో గుడిసెలు వేసుకున్న పేదలందరికీ ఇంటి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం నెహ్రూనగర్‌లో చేపట్టిన భూపోరాట కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. గుడిసెలు వేసుకున్న పేదలతో మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు నిలువ నీడ కల్పించకపోవడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడి పేదలు సుమారు 50 ఏండ్ల నుంచి అద్దె ఇండ్లల్లో ఉండి అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. సరిగా పనులు లేక ఇంటి కిరాయి చెల్లించలేక పిల్లలను సైతం సరిగ్గా చదివించలేకపోయారని చెప్పారు. దీనికి తోడు పెట్రో, వంట గ్యాస్ ధరల పెరుగుదలతో నిత్యావసర ధరలు అమాంతంగా పెరిగాయని దీంతో బతకడమే కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ధరల మీద ధరలు పెంచుతూ మరింత భారాలు మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం గ్యాస్ బండ ధర రూ.410 నుంచి 1220 రూపాయల వరకు పెంచడంతోపాటు డీజిల్, పెట్రోల్ , కూరగాయలు, పప్పులు ఉప్పులు నూనె కారం ధరలు పెంచుతూ పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు.



పెద్దలకు రాయితీలు కల్పిస్తూ పేదలపై భారాలు మోపుతున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. బోధన్ ఎమ్మెల్యే షకీల్ గుడిసె వాసులకు అండగా ఉంటామని చెప్పారని, గుడిసెలు తొలగించొద్దని తహసీల్దార్‌ను ఫోన్‌లో ఆదేశించడాన్ని స్వాగతిస్తున్నట్టు తెలిపారు. అదే విధంగా గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలు ఇవ్వాలని కోరారు. దీంతోపాటు ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆమె వెంట సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్, జిల్లా అధ్యక్షులు శంకర్ గౌడ్, ఐద్వా జిల్లా కార్యదర్శి సబ్బని లత, సీపీఐ(ఎం) డివిజన్ కార్యదర్శి ఏశాల గంగాధర్, ఫారూఖ్ మన్సూర్, గంగామణి, జరీనా యాస్మిన్ రాజు ఉన్నారు.

# ధర కోసం ఎన్నాళ్లీ ఎదురుచూపులు..?



ఆదిలాబాద్ : ఆదిలాబాద్ జిల్లా బేల మండలం శంషాబాద్ గ్రామానికి చెందిన శుభంఖోడే అనే రైతు 8 ఎకరాల్లో పత్తి సాగుచేశారు. 80క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. ఇప్పటి వరకు అవసరాల కోసం 20క్వింటాళ్లు మాత్రమే విక్రయించారు. మిగతా 60క్వింటాళ్ల పత్తిని ఇంట్లోనే నిల్వ చేశారు. ధర పెరుగుతుందనే ఆశతో ఎదురుచూస్తున్నారు. కానీ మొదట్లో ఉన్న ధర కూడా రానురానూ మరింత దిగజారుతుండటంతో ఆందోళన చెందుతు న్నారు. జైనథ్ మండల కేంద్రానికి చెందిన ఆశన్న నాలుగెకరాల్లో పత్తి సాగుచేశారు. 40క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. ఇప్పటి వరకు క్వింటాల్ పత్తి కూడా మార్కెట్‌కు తీసుకెళ్లలేదు. ధర పెరుగుతుందనే ఆశతో పత్తి మొత్తాన్ని ఇంట్లోనే నిల్వ ఉంచారు. ఇలాంటి రైతులు రాష్ట్ర వ్యాప్తంగా అనేక మంది ఉన్నారు. ధర పెరుగుతుందనే ఆశతో ఎదురు చూస్తున్నారు. కానీ, ధర పెరగకపోగా.. మరింత తగ్గుతుండటంపై ఆందోళన చెందుతు న్నారు.రాష్ట్ర వ్యాప్తంగా పత్తి రైతుల అవస్థలు తీరడం లేదు. మార్కెట్‌లో ధర పెరగకపోవడంతో పండించిన పత్తి పంటను ఇంట్లోనే నిల్వ చేసుకుం టున్నారు. పంట కాలం పూర్తయినా ఇంకా విక్రయించే పరిస్థితి లేదు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఇదే పరిస్థితి. మార్కెట్ ప్రారంభంలో క్వింటాల్‌కు రూ.8300వరకు పలికిన ధర తాజాగా క్వింటాల్‌కు రూ.7300కి పడిపోయింది. దీంతో పత్తిని విక్రయించేందుకు రైతులు ముందుకు రావడం లేదు. మరోపక్క వాణిజ్య కొనుగోళ్లు చేపడతామని చెప్పిన కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ సీసీఐ(కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) పూర్తిగా చేతులెత్తేసింది. కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లోనూ కేంద్ర ప్రభుత్వం పత్తి సేకరణకు నిదులు తగ్గించింది. ప్రయివేటు వ్యాపారులతో సమానంగా ధర నిర్ణయిస్తూ రైతులకు ఏ మాత్రం ఉపయోగపడటం లేదు. ఈ ఏడాది కనీసం కిలో పత్తి కూడా సదరు సంస్థ కొనుగోలు చేయకపోవడం పట్ల తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మరోపక్క కిందటేడాది పత్తి మొత్తం విక్రయించిన తర్వాత క్వింటాల్‌కు రూ.10,300వరకు ధర ఉండటంతో రైతులు అదే ఆశతో ఉన్నారు. ఈ ఏడాది కూడా సీజన్ చివరలో పత్తి ధర రూ.10వేల వరకు పెరుగుతుందనే నమ్మకంతో ఉన్నారు. నెలల తరబడి క్వింటాళ్ల కొద్దీ పత్తిని ఇంట్లోనే నిల్వ చేసుకున్నారు. కానీ అధికారవర్గాలు మాత్రం ధర పెరిగే అవకాశం లేదని చెబుతున్నారు.


# నియంత్రికలు కాలుతున్నాయ్!



కొత్తకోట:వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్తు సరఫరా కారణంగా ఏటా విద్యుత్తు వినియోగం పెరుగుతోంది. యాసంగి వచ్చిందంటే ఇటు కరెం టు సమస్యలతో రైతులు కంటతడి పెడుతున్నారు. వోల్టేజీ, సరఫరాలో తేడాలు, సామర్థ్యానికి మించి మోటార్ల వినియోగం వంటి సమస్యలతో నియంత్రికలు కాలిపోతున్నాయి. మరోవైపు నియంత్రికలకు సరైన ఎర్తింగ్ లేక పోవడం, లూజ్‌లైన్లు వంటి కారణాలతో ఇవి తరచూ మరమ్మతులకు గురవుతున్నాయి. సరఫరాలో ఇబ్బందులు కలగడంతో ఆభారం నియంత్రికలపై పడుతోంది. జిల్లా వ్యాప్తంగా 56,738 వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లు ఉన్నాయి. యాసంగిలో సాగు ఎక్కువగా బోరు బావులపైనే ఆధార పడి ఉండడంతో వినియోగం పెరిగి నియం త్రికలపై అదనపు భారం పడడంతో అవి తరచూ కాలి పోతున్నా యి. వాటిని తీసుకురావడం, కొత్తవి తీసుకెళ్లడం, రైతులకు భారంగా మారింది. మరమ్మతులకు గురైన వాటిని పొలాల నుంచి తరలించే బాధ్యతను విద్యుత్తు శాఖనే చేపట్టాలని విద్యుత్తు నియంత్రణ మండలి ఆదేశాలు జారీ చేసింది. దీనికోసం ప్రత్యేకంగా వాహనాలు ఏర్పాటు చేశారు. అధికారులు పట్టించుకోవడం లేదు. నియంత్రిక పరిధిలోని రైతులే చందాలు వేసుకొని రవాణా, ఇతర ఖర్చులు భరిస్తూ మరమ్మతులు చేయించు కుంటున్నారు. దీని వల్ల సుమారు రూ.2 వేలకు పైగా ఖర్చు అవుతోందని చెబుతున్నారు. నియంత్రిక మరమ్మతు చేస్తే విద్యుత్తు శాఖకు రూ.10 వేలు ఖర్చు అవుతుంది. ఒక నియంత్రిక మరమ్మతు చేస్తే తిరిగి 6 నెలల వరకు మరమ్మతుకు రాదని చెబుతున్నప్పటికీ తరచూ అవి కాలి పోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేసున్నారు. జిల్లా వ్యాప్తంగా 100 కేవీ, 63 కేవీ, 25 కేవీ నియంత్రికలు మొత్తం 18 వేలు ఉండగా వాటి మరమ్మతులకు కేవలం రెండు కేంద్రాలు మాత్రమే పని చేస్తున్నాయి. గత జనవరి, ఫిబ్ర వరిలో నెలకు వందకు పైగా నియంత్రికలు కాలి పోయాయి. జనవరి తరువాత విద్యుత్తు వినియోగం పెరగడం వల్ల ఇదే నెలల్లో నియంత్రికలు మరమ్మతులకు వెళ్తుంటాయి. వీటిని బాగు చేసేందుకు వనపర్తి, పట్టణంతో పాటు కొత్తకోటలో ఉప కేంద్రం ఉంది. జిల్లా వ్యాప్తంగా ఉన్న మోటార్లన్నీ ఈకేంద్రాల్లోనే మరమ్మతులు చేయించుకోవాల్సి ఉంటుంది. వినియోగం పెరిగి నియంత్రికలు మరమ్మతుకు వస్తున్నాయి, ఈ ఏడాది వాటి సంఖ్య నెలకు 80కి మించి ఉండడం లేదు. రైతులకు ఇబ్బంది కలగకుండా 2 శాతం నియంత్రికల్ని అందుబాటులో ఉంచుతు న్నాం. నియంత్రికలు కాలి పోకుండా వాటి సంఖ్యను పెంచాం. రైతుల వద్దకు వెళ్లి నియంత్రికలు తీసుకు వచ్చేందుకు సరైన వాహనాలు లేక పోవడం, జాప్యం జరగడం వంటి సమస్యల్ని అధిగమించేందుకు రైతుల్నే వాటిని మరమ్మతు కేంద్రాలకు తీసుకు రమ్మంటున్నాం. బ్యాంకు ఖాతా వివరాలు ఇస్తే రూ.700 ఖర్చు ఖాతాలో జమచేస్తాం. కాని రైతులు అలా చేయడం లేదు.

# ఏళ్లుగా నిర్మాణం.. ఎప్పటికో సంపూర్ణం

తాండూరు:తాండూరుకు వాయు కాలుష్యం నుంచి విముక్తి కల్పించేందుకు చేపడుతున్న బైపాస్ రోడ్డు (రెండు వరుసల) పనులు ఇంకా సాగుతూనే ఉన్నాయి. తాండూరులో నాపరాళ్లు, సుద్ద, లేటరైట్ గనులు, పాలీష్ యూనిట్లతో పాటు సిమెంటు కర్మాగారాలకు తాండూరు మీదుగానే నిత్యం వేల కొద్ది భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తాయి. దీంతో ప్రాణ వాయువు కాలుష్య కారకంగా మారి ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. సమస్య పరిష్కారానికి ప్రభుత్వం పట్టణం వెలుపలి నుంచి బైపాస్ రోడ్డు నిర్మాణానికి నిర్ణయించింది. రెండు వరుసల రహదారి కోసం యాలాల మండలంలో 55.01 ఎకరాలు, తాండూరు మండలంలో 44.27 ఎకరాలతో కలిప 99.28 ఎకరాల భూమిని సేకరించారు. గౌతాపూరు నుంచి అంతారం వరకు కల్వర్టుల నిర్మాణం పూర్తి చేసి కంకర పరిచారు. అంతారం నుంచి రాజీవ్ స్వగృహ వరకు ఎత్తు పల్లాలను సవరించి మట్టిని పోశారు. రాజీవ్ స్వగృహ నుంచి ఓరైతుకు చెందిన మామిడి తోట వరకు తారు రోడ్డును వేశారు. మామిడి తోటను తొలగించి రోడ్డు వేసే పనులు జరగాల్సి ఉంది. సదరు రైతు పరిహారం తక్కువగా ఉందని పేర్కొంటూ న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో పనులు ఆగిపోయాయి. బైపాస్ రోడ్డు మార్గంలోని బామ్లానాయక్ తండా సమీపం రైల్వే ట్రాక్‌పై నుంచి హైలెవెల్ వంతెన నిర్మాణం జరగాల్సి ఉంది. గౌతాపూరు నుంచి అంతారం వరకు 9 కిలో మీటర్ల పొడవునా పరిచిన కంకరపై తారు వేయాల్సి ఉంది. అసంపూర్తిగా ఉన్న రెండు కల్వర్టులను పూర్తి



చేయాలి. అంతారం రోడ్డు దాటగానే పేల్చేసిన రాళ్లగుట్టను తొలగించాలి. మహబూబ్‌నగర్ వైపు నుంచి హైదరాబాద్ వైపునకు వెళ్లే లారీల రాకపోకలు సాగించడానికి అనుకూలంగా మట్టి రోడ్డును తారుగా మార్చాలి. అసంపూర్ణంగా ఉన్న కోకట్ వంతెనతో పాటు కల్వర్టులను పూర్తి చేయాలి. గౌతాపూరు నుంచి కేసీఆర్ నగర్ వరకు 9 కిలో మీటర్ల రోడ్డును తారుగా మార్చే పనులను త్వరలోనే చేపడతాం. గుత్తేదారు ప్రస్తుతం కోకట్ వైపు నుంచి రసూల్ పూర్ వరకు రోడ్డుపై కంకర పరచడానికి ముందు మట్టిని పోసే పనులు చేస్తున్నారు.

# ప్రైవేట్ వాహనాదారుల ఇష్టారాజ్యం

నార్నూర్,: గ్రామీణ యువత జీవనోపాధి కోసం ఎక్కువగా ప్రైవేట్ వాహ నాల డ్రైవర్లుగా మారి జీవనాన్ని కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో పరిమితికి మించి ప్రయాణికులతో వాహనాలను నడపడంతో ప్రాణాలు గాలిలో దీపాల్లా మారుతున్నాయి. ట్రాఫిక్ నిబంధనలు పాటించకపో వడంతో ప్రమాదాల బారిన పడుతున్నారన్న ఆరోపణలున్నాయి. వాహన పేపర్లు, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఆటో, జీపు, టాటామ్యాజిక్, టాటాఏస్ తదితర వాహనాలను నడుపుతున్నారు. దీంతో ప్రమాదాలు జరిగినప్పుడు తీవ్ర నష్టం చవి చూడాల్సి వస్తున్నది. ఇక జీపులో సీటు కెపాసిటీ ఏడుగురు, చిన్న ఆటోలో నలుగురు, పెద్ద ఆటోలో ఏడుగురు, టాటా మ్యాజిక్‌లో ఏడుగురు ప్రయాణించాలన్న నిబంధన ఉంది. అందుకు విరుద్ధంగా 20మందికి తగ్గకుండా ప్రయాణికులను ఎక్కించుకొని నడుపుతున్నారు.



వ్యవసాయానికి వాడాల్సిన ట్రాక్టర్లను సైతం పంట పొలాల్లో పని చేసే దినసరి కూలీలను తరలించేందుకు వినియోగించడంతో ప్రమాదాలు జరిగిన సంఘటనలూ లేకపోలేదు.

# పనులు చేసే నాయకులకే ప్రజల మద్దతు

మంచిర్యాలటౌన్, : ప్రజల అవసరాలను తెలుసుకుని పనులు చేసే నాయకులకే జనం మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు అన్నారు.మంచిర్యాల మున్సిపాలిటీ పరిధిలోని ఐదోవార్డు మజీద్‌వాడలో కౌన్సిలర్ సుదమళ్ల హరికృష్ణతో కలిసి పర్యటించారు. ఇంటింటికీ తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు రాష్ట్రంలోనే అమలవుతున్నాయని తెలిపారు. ఇందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనా విధానమే కారణమని తెలిపారు. సీఎం కేసీఆర్ ఆలోచనల్లో నుంచి పుట్టుకువచ్చిన సంక్షేమ పథకాలు దేశంలోనే అద్భుతంగా నిలుస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా ఆసరా పింఛన్లు, కల్యాణలక్ష్మి, రైతుబంధు, కంటివెలుగు, కేసీఆర్ కిట్, ఉచిత విద్యుత్, నిరంతర విద్యుత్, కేజీ టూ పీజీ ఉచిత విద్య, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, తదితర కార్యక్రమాలు ఉన్నాయని తెలిపారు. మంచిర్యాల మున్సిపాలిటీలో అన్ని వార్డులకూ సమ ప్రాధాన్యమిస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని, తమ పార్టీ కౌన్సిలర్లు నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్తూ వార్డు అభివృద్ధిలో భాగస్వాములవుతున్నారని పేర్కొన్నారు. కొంతమంది నాయకులు పనిగట్టుకుని బద్నాం చేసే పనిలో నిమగ్నమయ్యారని, వారికి ఏది చేసినా నచ్చడం లేదని, వారికి అభివృద్ధి చేయడం ఇష్టం లేనట్లున్నదని ఎద్దేవా చేశారు. అలాంటి నాయకులకు ప్రజలు తగిన సమయంలో బుద్ధి చెప్పాలని కోరారు.

# పంట ఉత్పత్తుల నిల్వ సమస్యకు శాశ్వత పరిష్కారం

ఆదిలాబాద్ : రైతన్నలకు గోదాముల గోస తీరింది. రాష్ట్ర సర్కారు పం ట ఉత్పత్తులను నిల్వ చేసుకోవడానికి శాశ్వత పరిష్కారానికి అదనంగా గోదా ములను నిర్మించింది. ఆదిలాబాద్ జిల్లాలో 30 గిడ్డంగులు అందు బాటులో ఉండగా.. వాటిలో 24,460 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల ఉత్పత్తులను నిల్వ చేసుకోవచ్చు. ఐదేండ్ల కిత్రం రాష్ట్ర సర్కారు రూ.22.50 కోట్లతో 45 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల తొమ్మిది గిడ్డంగులను నిర్మించింది. నిర్మల్ జిల్లాలో 25,420 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాములు ఉండగా.. తాజాగా రూ.42 కోట్లతో 70 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాములను నిర్మిస్తు న్నది. కాగా.. ఇంతకుముందు రైతన్నలు పంట ఉత్పత్తులను ఇండ్లు, ఆరుబయట నిల్వ చేసి ప్రకృతి వైపరీత్యాలతో నష్టపో యేవారు. ఫంక్షన్, కమ్యూనిటీ హాళ్లు, ప్రైవేట్ గోదాములకు అద్దె చెల్లించి నిల్వ చేసుకునే వారు. గోదాముల నిర్మాణాలతో ఈ బాధలకు చెక్ పడింది. ఇంకా.. పంటలకు మార్కెట్‌లో ధర లేనప్పుడు రైతుబంధు పథకం కింద అన్నదాతలు తమ పంట ఉత్పత్తులను నిల్వ చేసి 75 శాతం లేదా రూ.2 లక్షల వరకు రుణం తీసుకునే అవకాశాన్ని కూ డా సర్కారు కల్పించింది. ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా ప్రస్తుతం సీడబ్ల్యూసీ, ఎఫ్‌సీఐలకు చెందిన 30 గిడ్డంగులు అందుబాటులో ఉండగా.. వాటిలో 24,460 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల పంట ఉత్పత్తులను నిల్వ చేసుకోవచ్చు. ఐదేళ్ల క్రితం ప్రభుత్వం నా బార్డు నిధుల ద్వారా జిల్లావ్యాప్తంగా రూ.22.50 కోట్లతో 45 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల మరో తొమ్మిది గోదాములు నిర్మించింది. ఇచ్చోడ మార్కెట్ యార్డులో రూ.1.50 కోట్లతో 2,500, నార్నూర్‌లో రూ.3 కోట్లతో 5 వేలు, బేలలో రూ.3 కోట్లతో 5 వేలు.. బోథ్‌లో రూ.3 కోట్లతో 5 వేలు.. తలమడుగులో రూ.3 కోట్లతో 5 వేలు.. తాంసి మండలంలోని బండల నాగాపూర్‌లో రూ.3 కోట్లతో 5 వేలు.. ఇంద్రవెల్లి మండలం ధనోరాలో రూ.3 కోట్లతో 5 వేలు, గుడిహత్నూర్ మండలం కొల్హారిలో రూ.3 కోట్లతో 5 వేలు.. ఉ ట్నూర్‌లో రూ.3 కోట్లతో 5 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాముల నిర్మాణాలు చేపట్టింది. పూర్తయ్యాయి. కాగా.. రైతుబంధు పథకంలో భాగంగా నిల్వ చేసిన పంట ఉత్పత్తుల ద్వారా75 శాతం రుణం తీసుకునే అవకాశం ఉందని ఆదిలాబాద్ జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి శ్రీనివాస్ తెలిపారు. నిర్మల్ జిల్లావ్యాప్తంగా పంట ఉ త్పత్తులను నిల్వ చేసుకోవడానికి 25,420 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాములు మాత్రమే ఇప్పటివరకు అందుబాటులో ఉన్నాయి. రాష్ట్ర అవతరణ అనంతరం దాదాపు రూ.42 కోట్లతో 70 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాములను నిర్మిస్తున్నది.

మొట్ట మొదట లక్ష్మణచాంద మండలంలోని బోరిగాం గ్రామ సమీపంలో రూ.30 కోట్ల 20వేల మెట్రిక్ టన్నుల కెపాసిటీ గల గోదాములను నిర్మిస్తున్నారు. ఇందుకోసం ప్రభుత్వం పదెకరాల స్థలాన్ని



కేటాయించగా.. పనులు శర వేగంగా సాగుతున్నాయి. వీటిని నాలుగు యూనిట్లుగా నిర్మిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర గిడ్డంగులశాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఈ గోదాములు అందుబాటులోకి వస్తే శాశ్వత పరిష్కారం లభించనున్నది. నిర్మల్ జిల్లా మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన గోదాములు పూర్తికాగా.. అందు బాటులోకి వచ్చాయి. 12 చోట్ల గోదాముల నిర్మాణాలు పూర్తి చేశారు. ఒక్కో గోదాం 5 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో నిర్మించారు. ఒక్కో గోదాంనిర్మాణానికి దాదాపు రూ.3.50 కోట్లను కేటాయించారు.

# ఇష్టారాజ్యంగా రహదారుల పనులు



సంగారెడ్డి : పది కాలాలపాటు మన్నికగా ఉండాల్సిన పనులు మూణ్నాళ్ల ముచ్చటగా మారుతున్నాయి.సిమెంటు, ఇసుక కలపడంలో, క్యూరింగ్ చేయడంలో గుత్తేదారులు నిబంధనలు పాటించక పోవడమే నాణ్యత లోపాలకు ప్రధాన కారణమని తెలుస్తోంది. వాలుపోట్ల రాతిపొడి వినియోగించడంతో పగుళ్లు వస్తున్నాయని, ఇంజినీరింగ్ అధికారుల పర్యవేక్షణ కొరవడిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో కచ్చా రహదారులను సిమెంట్ కాంక్రీట్(సీసీ) రోడ్లుగా మార్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దపీట వేస్తున్నాయి. గతంలో ఎన్నడూలేని విధంగా ఉపాధి, ఎస్‌డీఎఫ్ నిధులు కేటాయించారు. రూ.5 లక్షల వరకు నామినేషన్ పద్ధతి ఉండటంతో ఇదే అదనుగా కొందరు రాజకీయ నేతలు గుత్తేదారులుగా అవతారమెత్తి మొక్కుబడిగా పనులు చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజాప్రతినిధులు, వారి అనుచర వర్గం వారు ఈ పనుల్లో కీలక పాత్ర పోషిస్తున్నారని పలువురు అంటున్నారు. మండల కేంద్రం కొం డాపూర్‌లో తపాలా కార్యాలయం నుంచి ప్రభుత్వ జడ్పీ ఉన్నత పాఠశాల వరకు సీసీ రహదారి నిర్మాణ పనులు చేశారు. ప్రత్యేక అభివృద్ధి నిధి (ఎస్‌డీఎఫ్) రూ.10 లక్షలతో రెండు నెలల కిందట రోడ్డు వేశారు. రహదారిపై మూడు చోట్ల పగుళ్లు వచ్చాయి. మరో రూ.10 లక్షలతో గ్రామంలో ఇతర చోట్ల చేసిన పనుల్లోనూ ఇదే తీరు కనిపిస్తోంది. సంగారెడ్డి మండలం ఇర్గిపల్లిలో రెండ్నెల్ల కిందట రూ.5 లక్షల చొప్పున ఖర్చు చేసి రెండు సీసీ రహదారులను వేశారు. మునిమండల సాయమ్మ ఇంటి నుంచి తలారి పోచమ్మ ఇంటి వరకు, మన్నె రత్నమ్మ ఇంటి నుంచి తలారి శాంతమ్మ ఇంటి వరకు రూ.10 లక్షల ఉపాధి నిధులతో సీసీ రహదారులు నిర్మించారు. పనులు చేసిన నెల రోజులకే రహదారి అంతా పగుళ్లు పట్టాయి. మూడు నుంచి నాలుగు చోట్ల బీటలువారాయి. రహదారి పూర్తయినా ఇప్పటి వరకు ఇరువైపులా సైడ్‌బర్మ్ వేయలేదు. దీంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఎడ్ల బండ్లు తిరుగుతుం డడంతో రహదారి అంచులు ధ్వంసమవుతున్నాయి. కంది మండలంలోని చిద్రుప్ప, ఆరుట్లలో సీసీ రహదారులు నిర్మించారు. ఉపాధిహామీ పథకం కింద రూ.5 లక్షల చొప్పున రూ.10 లక్షల వరకు ఖర్చు చేశారు. ఇరువైపులా ఇప్పటి వరకు సైడ్‌బర్మ్ నిర్మించలేదు. మనూర్, నాగల్‌గిద్ద, సిర్గాపూర్, సరిహద్దు ప్రాంతాల్లో ఇష్టారాజ్యంగా పనులు చేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. సదాశివపేట, జహీరాబాద్, నారాయణఖేడ్, ఆందోల్, పుల్కల్, కంగ్టి, చౌటకూర్ మండలాల్లోనూ పనులు ఇలాగే చేస్తున్నారన్న విమర్శలొస్తున్నాయి. జిల్లాలో ఉపాధి, ఎస్‌డీఎఫ్ పథకం ఏదైనా పనులు నాణ్యంగా చేయాలి. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు. నాణ్యత విభాగం అధికారులు పర్యవేక్షించాకే బిల్లులు చెల్లిస్తున్నాం. సైడ్‌బర్మ్ వేయలేని చోట్ల మొరం పరిచేలా చర్యలు తీసుకుంటాం.

# ఆర్థిక ఇబ్బందుల్లో ఉపాధి కూలీలు



నల్గొండ :వారంతా రెక్కాడితే గానీ డొక్కాడని దినసరి కూలీలు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (నరేగా)లో కూలీ చేసి వచ్చిన వేతనంతోనే అవసరాలు తీర్చుకునేది. అయితే పని చేసి ఏడాది గడిచినా కూలీ డబ్బులు ఖాతాల్లో పడకపోవడంతో వారంతా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదంతా తుంగ తుర్తి, నూతన్‌కల్ మండలాల్లోని పలు గ్రామాల ఉపాధి హామీ కూలీల దుస్థితి. మరోవైపు ఆధార్ అనుసంధానం కాకపోవడం, ఇతరుల పేరుతో అనుసంధానించడం, వేలిముద్రలు పడకపోవడం తదితర కారణాలతో కూలీల ఖాతాల్లో డబ్బులున్నా.. వాటిని డ్రా చేయలేని పరిస్థితి నెలకొంది. తుంగతుర్తి మండల కేంద్రంతో పాటూ నూతన్‌కల్, మద్దిరాల మండలాల్లోని పలు గ్రామాల ప్రజలు గతేడాది వేసవిలో చెరువుల్లో పూడికతీత, కాల్వల మరమ్మతులు తదితర పనులను 18 వారాల పాటు చేశారు. దీనికి సంబంధించిన వేతనాలు నెల రోజుల్లో కూలీల పోస్టాఫీస్ ఖాతాల్లో కేంద్ర ప్రభుత్వం నేరుగా జమ చేస్తుంది. అయితే క్షేత్రస్థాయిలో చేసిన పనులను కంప్యూటర్‌లో నమోదు చేసే ప్రక్రియలో సిబ్బంది, అధికారులు నిర్లక్ష్యం వహించడంతో ఒక్క తుంగ తుర్తి మండల కేంద్రంలోని సుమారు 4 వేల జాబ్‌కార్డుదారులకు ఒక్కొక్కరికి రూ.5 వేల నుంచి రూ.6 వేల వరకు వేతనాలు నిలిచిపో యాయి. ఇవే సుమారు రూ.2.4 కోట్ల మేర బకాయిలున్నాయి. నూతన్‌కల్ మండలంలోని యడవెల్లి, వెంకెపల్లి, చిల్పకుంట్లలో సుమారు 200 మంది కూలీలు గతేడాది పనిచేసిన వేతనాల కోసం నిరీక్షిస్తున్నారు. ఈ మండలాల్లో క్షేత్రస్థాయిలో ఉపాధి పనులను పర్యవేక్షించే పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయిలో ఎంపీడీవోలు పనుల నమోదులో ఇష్టారాజ్యంగా వ్యవహరించడంతోనే ఈ పరిస్థితి ఎదురైందన్న వాదనలున్నాయి. గతంలో తెలుగు రాష్ట్రాలకు ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ఉండగా..గతేడాది కేంద్రం ప్రభుత్వం తెలుగు రాష్ట్రాలకు సైతం దేశ వ్యాప్తంగా ఏ సాఫ్ట్‌వేర్ వాడుతున్నారో దాని పరిధిలోకి తెచ్చింది. దీంతో చాలామంది పేర్లు కొత్త సాఫ్ట్‌వేర్‌లో కనిపించడం లేదని కూలీలు వాపోతున్నారు. మరికొన్ని చోట్ల బ్యాంకు ఖాతాలు, ఆధార్ అనుసంధానం నిలిచిపోవడంతో కూలీల ఖాతాల్లోకి డబ్బులు రాలేదని తెలిసింది. ఇవన్నీ చూసుకోవాల్సిన క్షేత్రస్థాయి అధికారులు మస్టర్‌లలో బిల్లుల నమోదులో జాప్యం చేసినట్లు తెలిసింది. పనిచేసినా తమకు వేతనాలు రావడం లేదని పలుమార్లు ఆయా మండలాల అధికారులకు విజ్ఞప్తి చేసినా ప్రయోజనం ఉండటం లేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు.

# పూర్తికాని నిర్మాణాలు.. పంచాయతీలకు కష్టాలు



సిద్దిపేట:పాలనా సౌలభ్యానికి ప్రభుత్వం నూతన గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేసింది. వాటికి భవనాలు నిర్మించడానికి ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయి.. నిధులూ మంజూరయ్యాయి. నిర్మాణ పనులు మాత్రం పూర్తికాక గ్రామ ప్రజలు, సిబ్బంది ఇరుకు గదుల్లోనే కొనసాగాల్సి వస్తోంది. ఇదీ జిల్లాలోని పలు మండలాల్లో పరిస్థితి. సిద్దిపేట నియోజకవర్గం పరిధిలో 85 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వీటిలో 74 పంచాయతీలకు మాత్రమే సొంత భవనాలు ఉన్నాయి. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు తర్వాత 2018 ఆగస్టులో 500 జనాభా ఉన్న తండాలను, పల్లెలను ప్రభుత్వం పంచాయతీలుగా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కొత్తగా ఏర్పాటైన పంచాయతీలను పాఠశాలల్లో, సామాజిక అద్దె భవనాల్లో సర్దుబాటు చేశారు. అప్పటి నుంచి అవే భవనాల్లో కార్యాలయాల కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. మౌలిక వసతులు లేక ఇబ్బంది పడుతున్నారు. సిద్దిపేట అర్బన్ మండలంలో బొగ్గులోనిబండ, కిష్టసాగర్ నూతన పంచాయతీలుగా ఆవిర్భవించాయి. రెండూ ప్రభుత్వ పాఠశాల గదుల్లో కొనసాగుతున్నాయి. నాంచారుపల్లిలో పంచాయతీ కార్యాలయం నిర్మాణంలో ఉంది. బక్రిచెప్యాలకు నిధులు మంజూరయ్యాయి.సిద్దిపేట గ్రామీణ మండలంలో బండచర్లపల్లి, రాంపూర్, సీతారాంపల్లి పంచాయతీలు నూతనంగా ఏర్పాటయ్యాయి. ఇవన్నీ సామాజిక భవంతుల్లో ఉన్నాయి. నారాయణరావుపేట మండలంలో కొత్త పంచాయతీ బంజేరుపల్లిలో మహిళా సమాఖ్య భవనంలో కార్యాలయం ఏర్పాటైంది. నంగునూరు మండల కేంద్రంలో భవనం శిథిలావస్థకు చేరింది. ఖాళీగా ఉన్న బీసీ వసతిగృహంలో నిర్వహిస్తున్నారు. పంచాయతీ సమావేశాలకు స్థానిక పశువైద్యశాల ఖాళీ స్థలంలో కింద కూర్చొని ఏర్పాటు చేసుకుంటున్నారు.చిన్నకోడూరు మండలం రంగాయిపల్లిలో పాల సేకరణ కేంద్రంలో కార్యాలయాన్ని కొనసాగిస్తున్నారు. సమావేశాల నిర్వహణకు ఇబ్బందులు పడుతున్నారు. వర్గల్ మండలంలో నూతనంగా 12 గ్రామ పంచాయతీలు ఏర్పడగా భవనాలు నిర్మించుకోవాలని ఒక్కో గ్రామానికి రూ.20 లక్షల నిధులు మంజూరయ్యాయి. పాత పంచాయతీలలో 11 భవనాలు శిథిలావస్థలో ఉన్నాయని నిధులిచ్చారు. మండలంలో ఆరు గ్రామాల్లో మాత్రమే భవనాలు పూర్తయ్యాయి. మిగతా చోట్ల నిర్మాణాలు నత్తనడకన సాగుతున్నాయి. నిధులు సరిపోవటం లేదని సర్పంచులు చెబుతున్నారు. ఈజీఎస్ నిధులు పూర్తయితే గడా నుంచి రూ.10 లక్షలు మంజూరు చేస్తున్నట్లు పంచాయతీరాజ్ ఏఈ సిద్ధికీ పేర్కొన్నారు. సామలపల్లి, మల్లారెడ్డిపల్లిలో ప్రభుత్వ స్థలాలు లేకపోవటంతో నిర్మించడం లేదు. ఇక్కడ ప్రైవేటు గదుల్లో పంచాయతీ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు.

# భూగర్భ జలాల పెంపునకు చర్యలు



మోత్కూరు:తుంగతుర్తి నియోజకవర్గంలోని మోత్కూరు, అడ్డగూడూరు, తిరుమలగిరి, నాగారం మండలాల్లో ప్రవహిస్తున్న మూసీ, బిక్కేరు వాగుల వెంట ఇసుక బోర్లు ఏర్పాటు చేసుకొని వేలాది ఎక రాల్లో వరి, ఇతర పంటలు పండిస్తున్నారు. ఒక్కో ఊర్లో 150 నుంచి 200లకు పైగా ఇసుక బోర్లపై ఆధారపడి రైతులు వ్యవసాయం చేస్తున్నారు. ఈ ఇసుకలో అడ్డుకట్టలు(చెక్‌డ్యామ్‌లు) నిర్మిస్తే వర్షాకా లంలో నీళ్ల నిలిచి భూగర్భజలాలు పెరుగుతాయి. ఎండాకాలంలోనూ పంటలకు ఢోకా ఉండదు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం మూసీ, బిక్కేర్లలో ఆరు చోట్ల అడ్డుకట్టల నిర్మాణానికి రూ.77 కోట్లు మంజూరు చేసింది. గతేడాది వర్షాలతో పనులు నిలిచిపోయిన ఐదు చోట్ల ముమ్మరంగా సాగుతున్నాయి. అడ్డగూడూరు మండలం ధర్మారం వద్ద రూ.8.40 కోట్ల తో చేపట్టిన పనులు 80 శాతం దాక జరిగాయి. వర్షాల కారణంగా పనులు నిలిచిపోయాయి. నేటికీ ప్రారంభించలేదు. నీటిపారుదలశాఖ ఉన్నతాధికారుల బృందం పనులను పరిశీలించి డిజైన్‌ను మార్పు చేసిం ది. కొత్త ఆకృతి ప్రకారం అదనపు నిధులు మం జూరు కావాల్సి ఉంది. చెక్‌డ్యామ్‌లు నిర్మించే ప్రాంతంలో సుమారు ఐదు కిలోమీటర్ల మేర నీళ్లు నిలిచి ఇసుకలో భూగర్భజలాలు పెరగనున్నాయి. ఒక్కో చెక్‌డ్యామ్ పరిధిలో 1,500 నుంచి రెండు వేల ఎకరాల్లో పంట పొలాలకు ఇసుకబోర్ల ద్వారా సాగునీరందించే అవకాశం కలుగుతుంది. కొన్ని గ్రామాలకు బిక్కేరు వాగునుంచి తాగునీటి సౌకర్యం పొందుతున్నారు. అడ్డుకట్టల నిర్మాణంతో వేసవి లోనూ ఇసుక బోర్లు వట్టిపోవు. వీటి వల్ల ధర్మారం, చిన్నపడిశాల, పెద్దపడిశాల, తాటిపాముల, నందాపురం, అనంతారం, కోటమర్తి, లక్ష్మీదేవికాల్వ, ఈటూరు, వర్ధమానుకోట, మాచిరెడ్డిపల్లి, వస్తకొం డూరు, జానకీపురం, చిర్రగూడూరు, గ్రామాల ప్రజలకు మేలు జరగనుంది. నిర్మాణాలు పూర్తయితే భూగర్భ జలాలతోపా టు ఆయకట్టు పెరిగే అవకాశం ఉందని రైతులు సంతోషం వ్యక్తంచేస్తున్నారు.

# పట్టాలపై.. మృత్యుఘంటికలు



తూప్రాన్: సంగారెడ్డి జిల్లాకు చెందిన 26 ఏళ్ల యువకుడు ప్రేమ విఫలమైందని మనోవేదనకు గురయ్యాడు.తూప్రాన్‌కు వచ్చి బ్రాహ్మణపల్లి శివారులో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉంటాడని భావించిన ఆ తల్లిదండ్రులకు పుత్రశోకమే మిగిలింది. శివ్వంపేట మండలం దొంతికి చెందిన 29 ఏళ్ల యువకుడు వివాహమైన 25 రోజులకే బ్రాహ్మణపల్లి శివారులోనే ప్రాణాలు తీసుకున్నాడు. పెళ్లయి ఆనందంగా ఉంటాడనుకుంటే, ఆయువు తీసుకోవడంతో ఆ కుటుంబంలో తీరని విషాదాన్ని నింపింది.

మూడేళ్ల క్రితం తూప్రాన్ పురపాలిక పరిధి పడాలపల్లికి చెందిన ఇద్దరు ప్రేమికులు ఆ గ్రామ శివారులోనే రైలు కిందపడి బలవన్మరణానికి పాల్పడ్డారు. రెండు కుంటుబాల్లో వేదనే మిగిలింది. జిల్లాలో మనోహరాబాద్ నుంచి రామాయంపేట మండలం వరకు సుమారు 60 కిలోమీటర్ల రైల్వే లైను విస్తరించి ఉంది. కూచారం, బ్రాహ్మణపల్లి, మాసాయిపేట, వడియారం, మిర్జాపల్లి, అక్కన్నపేట రైల్వేస్టేషన్ల పరిధిలో మూడున్నరేళ్లలో 49 మంది రైళ్ల కింద పడి ప్రాణాలు తీసుకున్నారు. వీరిలో 80శాతం 30ఏళ్ల లోపు వారే ఉన్నట్లు అధికారులు తెలిపారు. ప్రధానంగా ప్రేమ వ్యవహారాలకు సబంధించి అధికంగా జరుగుతున్నాయి. ఇక ఆర్థిక సమస్యలు తాళలేక కొందరు, కుటుంబ సమస్యలతో మరికొందరు బలవన్మరణాలకు పాల్పడుతున్నట్లు రైల్వే అధికారులు పేర్కొన్నారు. ఆయా పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో గస్తీ పెంచి నివారణకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇటీవల చాలా మంది యువతీ యువకులు చదువుకుంటున్న సమయంలో ప్రేమ వైపు మళ్ల తున్నారు. ప్రధానంగా 16 నుంచి 30ఏళ్ల వరకు విఫలమైందనే కారణంతోనే తనువులు చాలిస్తున్నారు. తల్లిదండ్రులు, వారి బాధ్యతలను చూసే వారి పర్యవేక్షణతో ఇలాంటి సంఘటనలకు అడ్డుకట్ట వేయవచ్చు. పిల్లలు ఏం చేస్తున్నారనే విషయాన్ని గమనిస్తూ, వారితో కొద్దిసేపు గడిపితే ఇలాంటి ఆలోచనలు రాకుండా ఉంటాయని మానసిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఏ విషయంలోనైనా యువత త్వరగా ఒత్తిడికి గురయ్యే అవకాశం ఉంటుంది. ఏమైనా ఇబ్బందులు తలెత్తినప్పుడు స్నేహితులు, తల్లిదండ్రులతో బాధను పంచుకుంటే కొంత ఉపశమనం లభిస్తుంది. మంచి లక్ష్యాలను చేసుకుని ముందుకు సాగాలి.

# ఉద్యానం సాగు తగ్గుముఖం



సూర్యాపేట:జిల్లాలో ఉద్యాన పంటల సాగు క్రమంగా తగ్గుతోంది. రైతులు ఎక్కువగా కొనుగోలు కేంద్రాలున్న వరి, ఎక్కువ ధర పలుకుతున్న మిర్చి, పత్తి లాంటి వాణిజ్య పంటల వైపు మొగ్గు చూపుతున్నారు. వరి పండించిన తరువాత మళ్లీ ఇతర పంటలు సాగు చేయాలంటే ఖర్చుతో కూడిన పని కావడంతో అన్నదాతలు వెనకడుగు వేస్తున్నారు. ఉద్యాన పంటలు పండించాలంటే కూలీల కొరత, నీటి లభ్యత గురించి ఆలోచించాల్సి వస్తోంది. జిల్లా అధికారుల గణాంకాల ప్రకారం గతేడాదితో పోలిస్తే సాగు తగ్గుముఖం పట్టినట్లు తెలుస్తోంది. సిబ్బంది కొంత, ఉన్నవారితోనే జిల్లా అంతటా అవగాహన కార్యక్రమాలు చేపట్టడం కష్టతరమవుతోంది. ఉద్యాన పంటల ప్రాముఖ్యంపై అవగాహన కల్పిస్తే ప్రయోజనం చేకూరే అవకాశం ఉంది. జిల్లాలో ఇప్పటికే కొందరు రైతులు మామిడి తోటలను తొలగించి ఇతర పంటలు సేద్యం చేస్తున్నారు. పూత రాలిపోతుండటం, కాతకొచ్చాక ఈదురుగాలులు, వడగండ్ల వర్షాలకు కాయలు నేలరాలుతుండటంతో కొత్తగా మామిడి సాగు చేపట్టేందుకు ఎవరూ ఆసక్తి చూపడం లేదు. మామిడి సాగును ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నా... క్షేత్రస్థాయిలో మాత్రం రైతులు దృష్టి సారించడం లేదు. మోతె, నూతనకల్, మద్దిరాల, చివ్వెంల, పెన్‌పహాడ్, తుంగతుర్తి మండలాల్లో మామిడి తోటలు అధికంగా ఉండేవి. ప్రస్తుతం ఆయా మండలాల్లో చాలా వరకు తగ్గుముఖం పట్టింది. వేధిస్తున్న కోతుల బెడద.. మామిడి, ఇతర పండ్ల తోటలనూ సేద్యం చేయాలంటే కోతుల బెడద కారణంగా రైతులు జంకుతున్నారు. ప్రస్తుతం సపోట, జామ, బత్తాయి వెయ్యి ఎకరాల్లో మాత్రమే సాగవుతోంది. పుచ్చ కేవలం 150 ఎకరాలకే పరిమితమైంది. గతేడాది 200 ఎకరాల్లో సాగుచేశారు. వేసవిలో పుచ్చ, ఖర్బూజకు మంచి డిమాండ్ ఉండటంతో వాటిని పండించేందుకు రైతులు గతంలో ఆసక్తి చూపేవారు. ఈ సారి వీటి సాగు కూడా తగ్గడం గమనార్హం. జిల్లాలో పండించిన మామిడి, పుచ్చ, ఖర్బూజ, సపోట, జామ పంటలను విక్రయించేందుకు మార్కెటింగ్ సదుపాయం లేదు. నేరుగా దళారులకు విక్రయించాల్సి రావడంతో అంతగా లాభాలు రాని పరిస్థితి నెలకొంది. మధ్యవర్తులు తక్కు వ ధరకు కొంటుండటంతో పెట్టుబడి కూడా రావడం లేదని చెబుతున్నారు. పండించిన పంటను విక్రయించాలన్నా శ్రమతో కూడిన పని కావడంతో రైతులు అంతగా శ్రద్ధ చూపడం లేదు. ప్రభుత్వం స్పందించి పండ్లను మద్దతు ధరకు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కర్షకులు కోరుతున్నారు. జిల్లాలో ఉద్యాన పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. ఆయా పంటల ప్రయోజనాలను వివరిస్తున్నాం. ఇప్పటికే ఆయిల్‌పామ్ సాగు లక్ష్యం దిశగా అడుగులు వేస్తున్నాం. వరిపైనే కాకుండా మామిడి, ఇతర పండ్ల తోటలు పండించేదిశగా అన్నదాతలు ఆలోచనలు చేయాలి.

# ఇష్టానుసారంగా ఇటుక బట్టీల నిర్వహణ



మెదక్: ఇదే మండలం గుడితండా శివారులో 16 ఉన్నాయి. వీటిల్లో పనిచేసే కార్మికులకు కనీస సదుపాయాలు కరవయ్యాయి. చాలా చోట్ల చిన్నారులతోనూ పనులు చేయిస్తుండటం గమనార్హం. కంది మండలం ఆరుట్ల, తుక్కిల తండా, ఎర్దనూర్, మామిడిపల్లి పరిధిలో 17 ఉన్నాయి. అనుమతి లేనివి ఇక్కడ కొనసాగుతున్నాయి. కార్మికులకు తాత్కాలికంగా ఏర్పాటు చేసిన గుడిసెల్లో ఉంటున్నారు. నిబంధనల అమలులో ఆయా శాఖల అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తుండటం అనుమానాలకు తావిస్తోంది. ఈ రెండు మండలాల్లోనే కాదు... ఉమ్మడి జిల్లాలో చాలా చోట్ల ఇలాంటి పరిస్థితులే ఉన్నాయి. బట్టీల నిర్వాహకులు నిబంధనలు ఉల్లంఘిస్తున్నారు. ఆదాయ సంపాదనే లక్ష్యంగా ప్రకృతి వనరులను కొల్లగొడుతున్నారు. పొట్టకూటి కోసం పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చి వీటిల్లో పనిచేస్తున్న కూలీల పరిస్థితి దుర్భరం. చిన్నారుల భవిష్యత్తు బట్టీల్లో మసిబారుతోంది. ఇటుక బట్టీల వద్ద ఏర్పాటుచేసిన తాత్కాలిక నివాసాల్లో కూలీల కుటుంబాలకు ఇబ్బందులు తప్పడంలేదు. రేకులతో నిర్మించిన షెడ్లలో కనీస సదుపాయాలు కరవయ్యాయి. మహిళలకు కనీసం స్నాన గదులు కూడా లేని దుస్థితి. తాగునీటి సదుపాయం కూడా కల్పించడంలేదు. రాత్రిపూట సరైన వెలుతురు లేకపోవడంతో నివాసల చెంత పాములు సంచరిస్తుండటంతో భయంగా కాలం వెళ్లదీస్తున్నామని వలస కూలీలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. చిన్నారులు ఉజ్వల భవితకు బాటలు పడాలంటే బడివైపు అడుగులు వేస్తేనే సాధ్యం. విద్యాహక్కు చట్టం ప్రకారం 14ఏళ్లలోపు ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్య అందించాలి.
బట్టీల్లో పనిచే స్తున్న కూలీల పిల్లలకు చదువు అందని ద్రాక్షలా మారింది. పని ప్రదేశాల్లో బడుల ఏర్పాటుకు ఏటా అధికారులు సర్వే చేస్తున్నారు. ప్రతిపాదనలు పూర్తిస్థాయిలో కార్యరూపం దాల్చకపోవడంతో కొన్ని చోట్ల బడులు ఏర్పాటుచేసి మమ అనిపిస్తున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో 150కి పైగా ఇటుక బట్టీలు ఉన్నాయి. సంగారెడ్డి జిల్లాలో కంది, సంగారెడ్డి, కొండాపూర్, జహీరాబాద్, మెదక్ జిల్లాలో నర్సాపూర్, శివ్వంపేట మండలాల్లో ఎక్కువగా ఉన్నాయి. సిద్దిపేట జిల్లాలో 30వరకు ఉన్నాయి. బిహార్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర తదితర ప్రాంతాలకు చెందిన కూలీలు ఆయా బట్టీల్లో పనిచేస్తున్నారు.

# తరుగుతో రేషన్ డీలర్లకు తప్పని తిప్పలు



మిర్యాలగూడ : మిర్యాలగూడలోని ఓ రేషన్ దుకాణంలో 50 కిలోల బస్తాలో 46.230 కిలోలు మాత్రమే వచ్చిన బియ్యం రేషన్ కార్డులు కలిగిన పేదలకు ఒక్కో యూనిట్‌కు 5 కిలోల చొప్పున కేంద్రం ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తుంది. అయితే రేషన్ దుకాణాలకు సరఫరా చేసే ఎంఎల్ఎస్ (మండల్ లెవల్ స్టాక్) పాయింట్ల నుంచి భారీ మొత్తంలో తరుగు వస్తుండడంతో ఓ వైపు డీలర్లు, మరో వైపు లబ్ధిదారులు నష్టపోతున్నారు. ఒక్కో రేషన్ దుకాణానికి సుమారు 100 నుంచి 150 క్వింటాళ్ల బియ్యం ప్రతి నెలా సరఫరా చేస్తారు. దీంట్లో ప్రతి నెలా మూడు నుంచి నాలుగు క్వింటాళ్ల మేర తరుగు వస్తోందని డీలర్లు ఆరోపిస్తున్నారు. 50 కిలోల బస్తాలో 46 నుంచి 48 కిలోలు మాత్రమే బియ్యం వస్తున్నాయని, దీంతో తాము తీవ్రంగా నష్ట పోతున్నామని డీలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎఫ్‌సీఐ గోదాముల నుంచి ఉమ్మడి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఉన్న ఎంఎల్ఎస్ పాయింట్లకు బియ్యం చేరవేస్తారు. ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి రేషన్ దుకాణాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, మధ్యాహ్న భోజన నిర్వాహకులకు సరఫ రా చేస్తారు. ఈ సమయంలో పర్యవేక్షణ లోపం వల్ల బస్తాలు ఎలా ఉంటే అలాగే లారీలోకి లోడ్ చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎంఎల్ఎస్ పాయింట్ల బాధ్యులు సైతం తరుగుపై నిఘా పెట్టకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని డీలర్లు ఆరోపిస్తున్నారు. మరో వైపు కమీషన్ కోసం నెలల తరబడి ఎదురుచూడాల్సి వస్తోందని రేషన్ డీలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం గతేడాది డిసెంబరు నుంచి కమీషన్ రాలేదని వాపోతున్నారు. డీలర్లకు కిలో బియ్యానికి 70 పైసలు కమీషన్ అందిస్తారు. నెలలో వంద క్వింటాళ్ల బియ్యం లబ్ధిదారులకు పంపిణీ చేస్తే రూ.7 వేలు కమీషన్ వస్తుంది. ఇచ్చే అరకొర సైతం ప్రతి నెలా సక్రమంగా ఇవ్వక పోవడంతో ఇబ్బందులు పడుతున్నామని డీలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి నెలా సరఫరా చేసే బియ్యంలో సుమారు మూడు క్వింటా ళ్ల మేర తరుగు వస్తోంది. ఎంఎల్ఎస్ పాయింట్ల ఇన్‌ఛార్జులకు విన్నవించినా పట్టించుకోవట్లేదు. దీంతో తీవ్రంగా నష్టపోతున్నాం. ఉన్నతాధికారులు స్పందించి..ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద తూకం వేసి బియ్యం సరఫరా చేసేలా చర్యలు చేపట్టాలి. రేషన్ దుకాణాలకు సరఫరా చేసే బియ్యం బస్తాల్లో తరుగు అంశం నా దృష్టికి రాలేదు.

# చిన్న పరిశ్రమలకు మోక్షమెప్పుడు?

వరంగల్: వరంగల్ జిల్లాలోని గీసుకొండ, సంగెం మండలాల పరిధిలో 1203 ఎకరాల్లో నిర్మితమవుతున్న కాకతీయ మెగా జౌళి పార్కులో ఏళ్లు గడుస్తున్నా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) జాడే కనిపించడం లేదు. ఈ పార్కు శంకుస్థాపన 2017 అక్టోబరులో జరిగింది. ఏడాదిలోపు టెక్స్‌టైల్ పార్కును పూర్తి స్థాయిలో ఏర్పాటు చేస్తా మని ప్రభుత్వం ప్రకటించింది. భారీ పరిశ్రమలకు 100 నుంచి 300 ఎకరాల వరకు భూమిని రాష్ట్ర ప్రభుత్వం కేటాయిస్తోంది. ఇలా అయితే పెద్ద పరిశ్రమలు నాలుగైదు మాత్రమే ఏర్పాటవుతాయి. ఈ నేపథ్యంలో వరంగల్ ప్రాంతం నుంచి ఇతర రాష్ట్రాలకు వలసవెళ్లిన చేనేత కార్మికులు, స్థానిక చిన్న ఉత్పత్తిదారుల కోసం పార్కులో ప్రభుత్వం ఎంఎస్ఎంఈ కింద 52 ఎకరాల స్థలాన్ని కేటాయించింది. కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల శాఖ నుంచి ఈ పరిశ్రమలకు రూ.7 కోట్లు రావాల్సి ఉంది. ఈ నిధులకు రాష్ట్ర ప్రభుత్వం మరో రూ.3 కోట్లు జత చేస్తే మొత్తం రూ.10 కోట్లతో మెగా జౌళి పార్కులో ఎంఎస్ఎంఈ యూనిట్లు ఏర్పాటయ్యే అవకాశం ఉంది. ఈ పథకం కింద సూత్రప్రాయంగా (టెంటెటివ్ అప్రూవల్) ఆమోదం లభించినా, నిధులు మాత్రం మంజూరు కాకపోవడంతో చిన్న యూనిట్లు నెలకొల్పాలనుకున్న వారికి నిరాశే ఎదురవుతోంది. హనుమకొండలోని మడికొండ మినీ జౌళి పార్కులో ఇప్పటికే 365 వరకు వస్త్ర పరిశ్రమలు ఏర్పాటయ్యాయి. వస్త్రోత్పత్తి సైతం ప్రారంభమైంది. ఇదే తరహాల్లో మెగా జౌళి పార్కులో 182 యూనిట్లు నెలకొల్పాలనేది లక్ష్యం. ఒక్కో యూనిట్కు 750 చదరపు గజాల స్థలాన్ని కేటాయిస్తారు. కేంద్ర ప్రభుత్వం కరోనా తర్వాత ఆత్మనిర్భర్ భారత్ కింద ఎంఎస్ఎంఈ పరిశ్రమలకు ఊతమిస్తామని పలు రాయితీలు ప్రకటించింది. మెగా జౌళి పార్కులో ఏర్పాటుచేయాల్సిన ఎంఎస్ఎంఈ యూనిట్ల ఏర్పాటుకు మాత్రం ఎదురుచూపులు తప్పడం లేదు. కేంద్రం 'మిత్ర' పథకం



కింద దేశవ్యాప్తంగా ఏడు భారీ జౌళి పార్కుల ఏర్పాటు చేయనున్నట్టు గతంలో ప్రకటించింది. ఈ పథకంలో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తు చేసుకొంది. మిత్ర కిందకు కాకతీయ జౌళి పార్కును చేరిస్తే రూ.వెయ్యి కోట్లు వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికిప్పుడు ఈ పథకం కింద కాకపోయినా ఎంఎస్ఎంఈ కింద రూ.7 కోట్లు వచ్చినా యూనిట్లు నిర్మించే అవకాశం ఉంది. రాష్ట్ర ప్రభుత్వ అధికారులు సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల శాఖపై ఒత్తిడి తెస్తే నిధులు దక్కే అవకాశం ఉంది. కాకతీయ మెగా జౌళి పార్కులో ఇప్పటికే గణేశా ఎకో పెట్ అనే కంపెనీ నిర్మాణం పూర్తయ్యింది. పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ గతేడాది దీన్ని ప్రారంభించారు. కేరళకు చెందిన కైటెక్స్ పరిశ్రమకు వంద ఎకరాల వరకు స్థలం కేటాయించగా, అందులో పనులు చురుగ్గా సాగుతున్నాయి. 'యంగ్ వన్ కార్పొరేషన్' అనే దక్షిణ కొరియా పరిశ్రమ ప్రతినిధులు తమ యూనిట్ను నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరిపారు. ఈ నెలాఖరుకు ఈ కంపెనీ ప్రతినిధులు జౌళి పార్కుకు రానున్నారని సమాచారం.

## ఆరోగ్య కేంద్రాల్లో

# మరమ్మతులు పూర్తయ్యేనా?

జనగామ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ వైద్యానికి అధిక ప్రాధాన్యమిస్తున్నాయి. ఇప్పటికే జిల్లాలో పలు ఆరోగ్య ఉపకేంద్రాలను మినీ పీహెచ్‌సీలుగా తీర్చిదిద్దుతున్న ప్రభుత్వం వాటిలో వైద్యులను కూడా నియమించి సేవలందిస్తోంది. అన్ని రకాల ఆరోగ్య సమస్యలకు సమీపంలోని పట్టణాలకు రాకుండా గ్రామీణ ప్రాంతాల్లో ఉండే పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలు, పల్లె దవాఖానాల్లో వైద్య సౌకర్యాలు కల్పిస్తూ మౌలిక వసతులు కల్పించే చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా నాలుగు నెలల క్రితం జిల్లాలోని 8 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మరమ్మతు పనులు చేపట్టేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. మూడు నెలలుగా పనులు నత్తనడకన సాగుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా మొత్తం 12 పీహెచ్‌సీలు, 4 సీహెచ్‌సీలు ఉన్నాయి. కొంత కాలం క్రితమే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నుంచి నాలుగు సీహెచ్‌సీలు వైద్యవిధాన పరిషత్ పరిధిలోకి చేరాయి. ప్రస్తుతం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో 12 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కొనసాగుతున్నాయి. వీటిలో ఎనిమిది కేంద్రాల్లో వివిధ మరమ్మతు పనుల కోసం ప్రభుత్వం మూడు నెలల క్రితం నిధులు మంజూరు చేసింది. మల్కాపూర్ పీహెచ్‌సీకి రూ.8 లక్షలు, తాటికొండ పీహెచ్‌సీకి రూ.4 లక్షలు, లింగాలఘనపురం పీహెచ్‌సీకి రూ.4 లక్షలు, రఘునాథపల్లి పీహెచ్‌సీకి రూ.7 లక్షలు, కోమల్ల పీహెచ్‌సీకి రూ.8 లక్షలు, కూనూరు పీహెచ్‌సీకి



రూ.8 లక్షలు, ఓబుల్‌కేశ్వాపూర్ పీహెచ్‌సీకి రూ.8 లక్షలు, ఇప్పగూడెం పీహెచ్‌సీకి రూ.8 లక్షల చొప్పున మంజూరు చేశారు. ఈ నిధులతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల భవనాలకు రంగులు వేయడం, విద్యుత్తు, ప్లంబింగ్, మరుగుదొడ్ల నిర్మాణం, స్వల్ప మరమ్మతు పనులు చేపట్టాల్సి ఉంది. ఈ పనులను పంచాయతీరాజ్ శాఖకు అప్పగించారు. అయితే రెండు, మూడు ఆరోగ్య కేంద్రాల్లో మాత్రమే పనులు ప్రారంభమయ్యాయి. మిగతా కేంద్రాల్లో ఇంకా ప్రారంభించ లేదు. మరమ్మతు పనులు పూర్తయిన ఆసుపత్రులకు వచ్చే రోగులు, ప్రజలకు మరిన్ని మౌలిక వసతులు కల్పించేలా వైద్యాధికారులు, పంచాయతీరాజ్‌శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని ఆయా పీహెచ్‌సీల పరిధిలోని ప్రజలు కోరుతున్నారు.

# పూర్తికాని మిషన్ భగీరథ పనులు



మహబూబాబాద్ :కాలనీలు పెరుగుతుండగా అందుకు అనుగుణంగా మౌలిక సౌకర్యాలు కరవయ్యాయి.. మంచినీరు అన్ని కాలనీలకు సరిగా అందడం లేదు.. వేసవి సమీపిస్తోంది.. జిల్లా కేంద్రంలో మిషన్ భగీరథ పనులు ఐదేళ్లుగా కొనసాగుతున్నాయి. విలీన గ్రామాలు మినహాయించి పాత పురపాలక సంఘం పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ఇంకా ఇంటింటికి మిషన్ భగీరథ నల్లా కనెక్షన్లు ఇవ్వలేదు. ప్రత్యామ్నాయ పద్ధతుల ద్వారా మిషన్ భగీరథ నీటిని దశాబ్దాల కిందట నిర్మించిన పాత పైపులైన్ ద్వారానే పలు ప్రాంతాలకు నీటిని సరఫరా చేస్తున్నారు. పట్టణంలో రోజూ పది ఎంఎల్‌డీ నీటిని వినియోగించుకోవల్సి ఉంది. ఓవర్ హెడ్ ట్యాంక్‌లు పూర్తి కాకపోవడం, శివారు ప్రాంతాల్లో పైపులైన్ అసంపూర్తిగా ఉండడం వల్ల 7ఎంఎల్‌డీ నీరు మాత్రమే అందుతోంది. లి 2018లో మొదటగా మిషన్ భగీరథ పథకానికి రూ. 56 కోట్లు మంజూరు చేశారు. అప్పట్లో పనులు ప్రారంభించిన ఏజెన్సీ మొదట్లోనే ఆ పనులను నిలిపివేశారు. లి ఆ టెండర్లను రద్దు చేసి 2020లో రూ. 44.33 కోట్లు మంజూరు చేశారు. మరో సంస్థ చేపట్టిన రెండో ప్రాజెక్ట్ పనులు ప్రారంభించి రెండేళ్లు గడిచినా ఇంకా పూర్తి కాలేదు. నాలుగు ఓవర్ హెడ్ ట్యాంక్‌లకు గానూ రెండు ట్యాంకులు మాత్రమే పూర్తయ్యాయి. ఇంకా రెండు ట్యాంక్‌ల నిర్మాణం పనులు కొనసాగుతున్నాయి. లి ప్రధాన పైపులైన్ నిర్మాణంతో పాటు డిస్ట్రిబ్యూషన్ లైన్ ఏర్పాటు పనులు కూడా పూర్తి కాలేదు. పలు చోట్ల నిర్మించిన పైపులు లీకేజీ, ధ్వంసం కావడం వల్ల వివిధ ప్రాంతాలకు తరచుగా నీటి సరఫరా నిలిచిపోతుంది. రైల్వే లైనింగ్ క్రాసింగ్ వద్ద పైపులు ఏర్పాటు చేయాలి. సిగ్నల్ కాలనీలో గ్యాస్ గోదాం వద్ద పరుపు బండను తొలగించాలి. కంకరబోడ్ సంపు వద్ద రోడ్ క్రాసింగ్ వల్ల ప్రధాన పైపులైన్ పూర్తి కాలేదు. పట్టణంలోని కొన్ని ప్రాంతాల్లో డిస్ట్రిబ్యూషన్ పైపులైన్ నిర్మించ లేదు. మదర్‌థెరిసా కూడలి నుంచి వివేకానంద సెంటర్ వరకు ఒక వైపు కొత్త పైపులైన్ నిర్మించలేదు. వెంకటేశ్వరబజార్, పత్తినాక, సిగ్నల్ కాలనీ, కృష్ణ కాలనీ, అడ్వకేట్స్ కాలనీ, బీఎన్.గుప్తా కాలనీ, బ్యాంక్ కాలనీ, ఎల్‌బీజీ నగర్, ఏటిగడ్డ తండాతో పాటు మరికొన్ని ప్రాంతాల్లో పాతపైపులైన్ ద్వారానే నీటిని సరఫరా చేస్తున్నారు. పట్టణంలో 2020 ఆగస్టులో మిషన్ భగీరథ పనులు ప్రారంభించారు. 2022 ఆగస్టు వరకు పనులు పూర్తి చేయాల్సి ఉంది. గుత్తేదారులు చేసిన పనులకు సకాలంలో బిల్లులు చెల్లించకపోవడం వల్లనే ఇతర పనుల్లో జాప్యం జరుగుతుందనే ఆరోపణలు వస్తున్నాయి. ఈ పథకానికి రూ. 44.33 కోట్లు మంజూరు చేశారు. ఇప్పటి వరకు 120 కిలోమీటర్ల పైపులైన్ నిర్మాణ పనులు పూర్తయినట్లు అధికారులు చెబుతున్నారు. అయితే పూర్తైన పనికి సుమారు రూ. 31.80 కోట్లు బిల్లులు చెల్లించాలని అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపగా కేవలం సుమారు రూ. 6.80 మాత్రమే చెల్లించినట్లు తెలుస్తోంది. దీంతో మిగిలిన పనులు ఎలా చేయాలంటూ సంబంధిత సంస్థ నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేశారు.

# గోదాముల్లోనే గన్నీ సంచులు!



వరంగల్:ఖాళీ గన్నీ సంచులకు ధర చెల్లింపులపై ఏర్పడిన చిక్కుముడి 11 ఏళ్లు గడుస్తున్నా వీడలేదు. 2012-13లో రైతుల వద్ద సీసీఐ పత్తి కొనుగోలు చేయగా, ఖాళీ సంచులకు సీసీఐ నిర్ణీత ధరను రైతులకు చెల్లించాల్సి ఉంది. నాడు ఒక్కోదానికి చెల్లిస్తున్న రూ.16 చెల్లిస్తుండగా, రైతు సంఘాల ఆందోళనలతో ఒక్కో గన్నీ సంచికి రూ.25 చెల్లించాలని అప్పటి అధికారులు గెజిట్ విడుదల చేశారు. వ్యాపారులు ససేమిరా ఒప్పుకోక పోవడంతో అప్పటివరకు చెల్లిస్తున్న రూ.16 కూడా చెల్లించలేదు. వ్యాపారులతోపాటు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాపై రైతు సంఘాలు ఒత్తిడి తీసుకు రాగా, గన్నీలను తిరిగి రైతులకే అప్పగించాలని సీసీఐ నిర్ణయించింది. దీంతో ఈ సంచులన్నీ కాటన్ మిల్లుల వద్ద గుట్టగుట్టలుగా పోగయ్యాయి. వాటి నిల్వ కోసం అప్పటి అధికారులు 600 టన్నుల సామర్థ్యం గల మార్కెట్‌లోని మూడు గోదాములను సీసీఐకి కేటాయించి 5,31,750 ఖాళీ గన్నీ బస్తాలు నిల్వ చేశారు. ఇప్పటికీ వాటిని విక్రయించని కారణంగా ఇటు రైతులకు, గోదాముల అద్దె ఇచ్చే పరిస్థితులు లేక మార్కెట్ కమిటీకి నష్టం కలుగుతోంది. 2015లో నిల్వచేసిన గన్నీలను టెండర్ల ద్వారా విక్రయించేందుకు అప్పటి అధికారులు పలుమార్లు యత్నించినప్పటికీ ఆశించిన మేర ధర రాలేదు. అప్పటి నుంచి ఇప్పటివరకు మార్కెట్ అధికారులు గన్నీల విషయంలో చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరం. ఇది వరంగల్ ఎనుమాముల మార్కెట్ గోదాము. 11 ఏళ్లుగా దీన్ని తెరవనే లేదు. ఇలా మూడు గోదాములు మూతపడే ఉన్నాయి. కారణమేమిటా అని ఆరా తీస్తే రైతుల వద్ద సీసీఐ కొన్న పత్తికి సంబంధించిన ఖాళీ గన్నీ సంచులతో నిండి ఉన్నాయని తెలిసింది. వీటిలో మొత్తం 5,31,750 సంచులున్నాయి. వీటి విలువ సుమారు రూ.1.6 కోట్లు ఉంటుందని అంచనా. ఒక్కో గోదాము నెల అద్దె ఏడాదికి రూ.3.60 లక్షలు చొప్పున 11 ఏళ్లుగా సుమారు రూ.39.6లక్షలు మార్కెట్ కమిటీ ఆదాయం కోల్పోయింది. ఖాళీ సంచులు ఎందుకు దాచారు.. మార్కెట్ కమిటీ ఆదాయం కోల్పోతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని 'న్యూస్‌టుడే' పరిశీలిస్తే గన్నీ సంచులకు సంబంధించి రైతులకు చెల్లించాల్సిన ధరపై నాడు అధికారులు నిర్ణయం తీసుకోకపోవడం కారణమని తేలింది. కొన్నేళ్లుగా మార్కెట్ గోదాంలలో నిల్వ ఉన్న గన్నీ సంచుల విషయంపై త్వరలో జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళతాం. ఇప్పటికే మూడు గోదాంల అద్దె చెల్లింపునకు సంబంధించి వరంగల్ సీసీఐ మేనేజర్‌కు లేఖ రాశాం. మార్కెట్ సిబ్బందితో గోదాముల్లో నిల్వ ఉన్న గన్నీల నాణ్యత ఏవిధంగా ఉందో పరీక్షిస్తాం. జిల్లా అధికారుల సూచన మేరకు మరికొన్ని రోజుల్లో సమస్య పరిష్కారానికి కృషిచేస్తాం. మార్కెట్ గోదాముల్లో 5,31,750 గన్నీ సంచులు నిల్వ ఉన్నాయి. కాటన్ ఇండస్ట్రీస్ వద్ద మరో 16,42,740 ఉన్నాయి. మొత్తం 21,74,490 ఉండగా, ప్రస్తుతం ఒక్కో గన్నీకి ఇస్తున్న రూ.30 చొప్పున చెల్లించాల్సిందే. వీటికి డబ్బులు చెల్లించే విషయంపై ఇప్పటికే హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశాం. సుప్రీం కోర్టుకైనా వెళ్లి రైతులకు న్యాయం జరిగేలా ప్రయత్నిస్తాం.

# మిర్చి రైతులకు 'కమీషన్' కష్టాలు

కేసముద్రం:ఈనామ్ రాకతో మార్కెట్‌లో తమ సమస్యలకు పరిష్కారం లభిస్తుందనుకున్న అన్నదాతకు నిరాశే మిగిలింది. ఆరేళ్లు గడిచినా మార్కెట్‌లో ఈనామ్ పూర్తిస్థాయిలో అమలు కావడం లేదు. ప్రస్తుతం మిర్చి పంటకు మంచి డిమాండ్ ఉండటంతో రైతులు ఎంతో ఆశతో ఉమ్మడి జిల్లాలోని వరంగల్, మహబూబాబాద్, కేసముద్రం మార్కెట్లలో మిర్చి అమ్ముకునేందుకు వెళ్తున్నారు. అక్కడ కమీషన్ ఏజెంట్లు, వ్యాపారుల హవానే నడుస్తోంది. ఈనామ్ పూర్తిస్థాయిలో అమలు అయితే కూలీ ఛార్జీలు మినహా రైతు ఇతరులకు చెల్లించాల్సిన అవసరం లేదు.. ఈనామ్ అమలు చేస్తున్నామని చెబుతున్న మార్కెట్లలో కేవలం టెండర్లకు మాత్రమే పరిమితం కావడంతో దోపిడీ ఎప్పటిలాగే కొనసాగుతోంది. ప్రతికూల వాతావరణ పరిస్థితులు, తామెర పురుగు, వైరస్ కారణంగా దిగుబడి పోయింది. సాధారణంగా ఎకరాకు 30 క్వింటాలు మిర్చి దిగుబడి వస్తుంది. ఈ ఏడాది చీడ పీడల కారణంగా ఎకరాకు సరాసరి 10 క్వింటాలుకు మించి దిగుబడి రాలేదు. ఎకరా మిర్చి సాగుకు పెరిగిన పెట్టుబడితో సుమారుగా రూ.1.80 లక్షలు ఖర్చు చేశారు. ప్రస్తుతం మార్కెట్‌లో మిర్చి క్వింటాలుకు సరాసరి రూ.20 వేలు పలుకుతుంది. పండిన 10 క్వింటాలు విక్రయిస్తే పెట్టుబడి ఖర్చులు పోగా రూ.10నుంచి రూ.20వేలు మిగులుతాయనే ఆశతో రైతులు మార్కెట్‌కు వెళ్తున్నారు. కాని అక్కడా రైతుల ఎదుర్కొంటున్న పరిస్థితి మరోలా ఉంది. మిగిలే డబ్బుల్లో కమీషన్, నగదు పేరుతో రూ.8వేలు వ్యాపారులే దోపిడీ చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదాహరణకు మిర్చి ధర క్వింటాలుకు రూ.20 వేల చొప్పున 10 క్వింటాళ్లు విక్రయిస్తే ఆ రైతుకు రూ.2 లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. అందులో హమాలీ, కూలీ చార్జీలు



మినహాయించుకొని మిగిలినవి ఇవ్వాలి. కాని వ్యాపారులు రూ.లక్షకు రూ.4 వేల చొప్పున మొత్తం రూ.8 వేలు కోత పెడుతున్నారు. రైతుకు పెట్టుబడి, ఖర్చులు పోను రూ.8వేలు కూడా మిగలక పోవడం గమనార్హం. మిర్చి తోటలో ఎద్దులను మేపుతున్న రైతు పేరు జిన్న సంజీవరెడ్డి. కేసముద్రం మండలం కల్వల గ్రామం. ఒక ఎకరంలో మిర్చి సాగు చేశారు. తామర పురుగు, వైరస్ కారణంగా పంట పూర్తిగా దెబ్బతిన్నది. రూ.1.60 లక్షలు పెట్టుబడి పెట్టారు. ఇప్పటి వరకు 8.34 క్వింటాళ్ల పంట కేసముద్రం మార్కెట్‌లో విక్రయించగా క్వింటాలుకు ధర రూ.19,760 పలికింది. ఈలెక్కన రూ.1,64,798 చెల్లించాల్సి ఉండగా అందులో కమీషన్ పేరిట రూ.4,943, నగదు పేరుతో రూ.3295 మొత్తం రూ.8,238 కోత విధించి మిగిలిన డబ్బులు చెల్లించారు. రెండో విడత దిగుబడి వచ్చే పరిస్థితి లేకపోవడంతో తోటలో పశువులను మేపుతున్నారు.

# నీటి సరఫరా అనుమానమే!

వరంగల్:'నగర ప్రజలకు రోజూ తాగునీటి సరఫరా చేయాలని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సూచించారు. ఇందులో భాగంగా రాష్ట్ర ముఖ్యకార్యదర్శి అరవింద్‌కుమార్ హనుమకొండ కలెక్టరేటులో సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ సుదీర్ఘకాలం పనిచేసిన విశ్రాంత సీఈ రవికుమార్‌ను గ్రేటర్ వరంగల్ తాగునీటి సరఫరా సలహాదారునిగా నియమించారు. నెల రోజులవుతున్నా.. నీటి సరఫరాలో ఏమాత్రం పురోగతి లేదు. దీంతో వేసవిలో ప్రతిరోజూ నీటి సరఫరా చేయడం కష్టమే అనిపిస్తోంది. నగరంలోని 66 డివిజన్ల వారీగా సమస్యలు, ఇబ్బందులు తెలుసుకునేందుకు మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ ప్రావీణ్య కార్పొరేటర్లతో సమావేశాలకు శ్రీకారం చుట్టారు. ఇప్పటికే 20 డివిజన్లపై సమావేశాలు ముగిశాయి. కార్పొరేటర్లు నీటి సరఫరా లోపాలు వివరించారు. కొత్తగా మిషన్‌భగీరథ పథకం ద్వారా డిస్ట్రిబ్యూషన్ పైపులైన్లు వేశారు, ఎంటర్ కనెక్షన్(అనుసంధానం) పనులు పెండింగ్‌లో పెట్టారు. లీకేజీలు అరికట్టే పనులు నెమ్మదిగా సాగుతు న్నాయి. చిన్నాచితక కారణాలతో కాలనీలకు నల్లా నీళ్లు సరిగ్గా రావడం లేదని కార్పొరేటర్లు సూచించారు. క్షేత్రస్థాయిలో ఏర్పడుతున్న సమస్యలు వివరించారు. వాటిని ఎలా పరిష్కరిస్తారు? ఎన్ని రోజులు పడుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఎండలు మండుతున్నాయి. రోజూ తాగునీరు ఇచ్చేలా చూడాలని కార్పొరేటర్లు, ప్రజలు కోరుతున్నారు. నగరంలోని 66 డివిజన్లలో సుమారు 1950



చదరపుకిలోమీటర్ల మేర డిస్ట్రిబ్యూషన్ పైపులైన్లు వేశామంటున్నారు. విలీన గ్రామాలు, కాజీపేట, హనుమకొండ, వరంగల్ త్రినగరాల్లో చాలా చోట్ల పైపులైన్ల అనుసంధానం(ఎంటర్ కనెక్షన్లు) చేయలేదు. ఎయిర్ వాల్వ్‌లు, స్లూస్ వాల్వ్‌లు ఏర్పాటు చేయాలి ప్రెషర్ తక్కువగా ఉండటంతో ఎత్తుగా ఉన్నకాలనీలకు నల్లా నీళ్లు వెళ్లడం లేదు. 34కాలనీల్లో కొత్తగా డిస్ట్రిబ్యూషన్ పైపులైన్లు వేయాలి సర్వీస్ రిజర్వాయర్లు తొందరగా నింపాలి కాలనీలకు నీటి సరఫరాకు వాల్వ్‌లు తిప్పేందుకు సిబ్బంది అవసరం

# మన బడి పనుల్లో జాగు



ధన్వాడ:విద్యాశాఖ విధించిన గడువు మేరకు ఈ పాటికే పనులు పూర్తి కావాల్సిఉండగా ఇప్పటికీ చారానా భాగం కూడా పూర్తి కాలేదు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తి కాగానే ప్రత్యేక దృష్టి సారించి పనుల్ని పూర్తి చేయిస్తామని విద్యాశాఖాధికారులు చెబుతున్న పది, ఇంటర్ వార్షిక పరీక్షలు ముంచుకొస్తుండటంతో అంతలోపు పనులు పూర్తి అయ్యేలా కనిపించడం లేదు. జిల్లాకు తొలి విడతలో 174 పాఠశాలల్ని 'మనఊరు మనబడి' పథకానికి ఎంపిక చేశారు. వీటికి గాను రూ.72.43 కోట్లు కేటాయించారు. వీటిలో రూ. 39.32 కోట్లు విద్యాశాఖకు సంబంధించినవి కాగా మిగతా వాటిలో రూ.11.92 కోట్లు ఎన్ఆర్‌జీఈఎస్, రూ.21.19 కోట్లు సీపీఎం(సెంట్రల్ ప్రెక్యూర్‌మెంట్ మెటీరియల్)కు చెందినవి. దాదాపుగా అన్ని చోట్ల పనుల్ని పాఠశాల యజమాన్య కమిటీల పేరున అధికార పార్టీకి చెందిన నాయకులు చేపట్టారు. నిధులు అందుబాటులో ఉన్న పనుల్ని పూర్తి చేయలేక పోతుండటంపై విమర్శలు వస్తుండగా చేసిన మేరకు బిల్లులు రాకపోవడం తోనే జాప్యం జరుగుతుందని అధికార పార్టీ నాయకులు అంటున్నారు. కొన్ని చోట్ల పాఠశాలల స్థలాలు వివాదస్పదంగా ఉండటమూ ఆలస్యానికి మరో కారణమంటున్నారు. ఇప్పటివరకు మంజూరైన 174 వాటిలో 26 పాఠశాలలు అన్ని హంగులతో పూర్తి అయ్యాయి. వీటిలో రెండింటిని ఈ పాటికే ప్రారంభించారు. మిగతా 24 పూర్తైన ఎమ్మెల్సీ కోడ్ మూలంగా ప్రారంభానికి నోచుకోలేకపోతున్నాయి. కోడ్ ముగిసిన వెంటనే వీటిని ప్రారంభించే అవకాశం ఉంది.

# దుబాయి కరెన్సీ మార్పిడి పేరుతో మోసం

జడ్చర్ల: దుబాయి కరెన్సీ మార్చుకుని లాభపడాలనుకున్న దంపతులను గుర్తు తెలియని వ్యక్తి నిలువునా ముంచాడు. వారి నుంచి రూ.5 లక్షలు తీసుకుని ఉడాయించిన ఘటన ఆదివారం జడ్చర్లలో జరిగింది. సీఐ రమేశ్‌బాబు, ఎస్సై లెనిన్ కథనం మేరకు వివరాలు.. మహబూబ్‌నగర్‌లోని మదీన మసీదు సమీపంలో నివాసం ఉంటున్న సిరాజుద్దీన్ ఆప్టికల్స్ దుకాణం నిర్వహిస్తున్నారు. ఈయనకు వద్దకు వారం రోజుల క్రితం గుర్తు తెలియని ఓ వ్యక్తి వచ్చి తన వద్ద దుబాయ్ కరెన్సీ (దిర్‌హమ్) ఉందని, వాటిని తీసుకుని ఇండియన్ కరెన్సీ ఇవ్వాలని కోరాడు. కరోనా సమయంలో తన వద్ద దిర్‌హమ్స్ ఉండి పోయిందని చెప్పుకొచ్చాడు. తన వద్ద ఉన్న దిర్‌హమ్స్‌ను చూపించాడు. ఇండియన్ రూపాయి విలువ ప్రకారం సుమారు 35 లక్షల వరకు ఉంటుందని, వాటిని తీసుకొని రూ.10 లక్షలు ఇవ్వాలని కోరాడు. జడ్చర్లలోని రైల్వేగేటు సమీపంలో గ్రంథాలయం వద్దకు రావాలని సిరాజుద్దీన్, ఆయన భార్య యాస్మిన్‌ను సూచించాడు. అక్కడికి ఎందుకు రావాలని వారు ప్రశ్నించడంతో దిర్‌హమ్స్ అక్కడే ఉన్నాయని తప్పుదోవ పట్టించాడు. అత్యాశకు పోయిన వారు జడ్చర్లకు చేరుకుని రూ.5 లక్షలు దుండగుడికి ఇచ్చారు. అతను దుబాయి కరెన్సీ ఉందని ఓ సంచి ఇచ్చాడు. వారు సంచి తెరచి చూడగా అందులో కాగితాలు కనిపించాయి.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**